



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

మంగళవారం 22 ఏప్రిల్ 2025 | 11 పేజీలు


# గల్ఫ్ టూ...గ్రామం

సూర్య,రాయికల్

- ఆధ్యాత్మిక,సామాజిక సేవ "వారధి" గా ప్రవాసి భారతీయులు
- ఆపదల్లో అండగా..దైవ చింతనలో మెండుగా
- అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నా గల్ఫ్ యువకులు





2లో

# అవమానాలే సోపానాలుగా మార్చుకున్న మహనీయుడు

సూర్య కరీంనగర్ ప్రతినిధి

- అంబేద్కర్ పడినన్ని అవమానాలు మరెవరూ ఎదుర్కోలేదు
- ఆయన జీవితం నేటి తరానికి స్ఫూర్తిదాయకం
- అంబేద్కర్‌ను అడుగడుగునా అవమానించిన పార్టీ కాంగ్రెస్
- అంబేద్కర్ ఆశయాలను అమలు చేస్తున్న పార్టీ బీజేపీ
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్

2లో



## పెండింగ్ భూ సమస్యలకు

# భూభారతితో మోక్షం

- కొత్త చట్టంలో రూపొందించిన అప్పీలు వ్యవస్థ
- 30 రోజుల్లో మ్యూటేషన్ దరఖాస్తుల పరిష్కారం
- రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం
- చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం

2లో

సూర్య, గంగాధర




## కొనుగోలు చేసిన ధాన్యం కేటాయించిన

# రైస్ మిల్లులకు మాత్రమే తరలించాలి

- జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్

సూర్య జగిత్యాల ప్రతినిధి

కొనుగోలు కేంద్రాలలో దాన్యం కేటాయించిన రైస్ మిల్లులకు మాత్రమే తరలించాలని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ అధికారులను ఆదేశించారు. జగిత్యాల జిల్లా మెట్పల్లి మండలంలోని ముత్యం పేట్ గ్రామం (మిగతా 2లో)



## 15 ఏళ్ల సుదీర్ఘ పోరాటంలో

# న్యాయం గెలిచింది

సూర్య, వేములవాడ:

- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్
- పౌరసత్వం కేసులో తప్పు ఒప్పుకున్న చెన్నమనేని రమేష్ బాబు
- 30 లక్షలు జరిమానా అందజేసిన చెన్నమనేని

2లో



# గల్ఫ్ టూ... గ్రామం



**సూర్య,రాయికల్**

సేవ చేయడానికి మానవత దృక్పథం ఉండాలే తప్ప, ఎల్లలు పనిచేయవని,మానవత్వం ముందు మతాలు, కులాలు పనికి రావని,నిరూపిస్తున్నారు ఆ గ్రామ గల్ఫ్ యువకులు.ఉన్న ఊరిలో ఉపాధి కరువై,పొట్ట చేత పట్టుకుని కన్న తల్లిదండ్రులను,కట్టుకున్న ఆలిని,కని పెంచే పిల్లలను వదిలి వెళ్లి,దూర దేశాన అష్టకష్టాలు పడుతూ, పుట్టిన ఊరుకు,ప్రజలకు సేవ చేయాలని ఒక సదుద్దేశంతో గల్ఫ్ టు గ్రామం అభివృద్ధి పేరుతో వారధి సంఘముగా ఏర్పడి గ్రామ అభివృద్ధికి గ్రామంలోని పలు కుటుంబాలకు హార్థిక చేకూర్చును అందిస్తూ అండగా నిలుస్తున్న ప్రవాసి భారతీయులపై ప్రత్యేక కథనం ఇది.

రాయికల్ మండలంలోని రామాజీపేట గ్రామానికి చెందిన యువకులు ఉపాధి నిమిత్తం లక్షలు వెచ్చించి తమ ఉన్న ఊరిని,కన్న తల్లిదండ్రులను,కుటుంబ సభ్యులను వదిలి గల్ఫ్ దేశమైన దుబాయ్ కి వలస వెళ్లారు.అక్కడ అష్ట కష్టాలు పడుతూ,తమ బిడ్డల కుటుంబ సభ్యుల భవిష్యత్తు కోసం పొద్దస్తమానం కష్టపడుతూ,ఒకపూట పస్తులు ఉంటూ,మరో పూట తిండి తింటూ,చాలీచాలని వేతనాలతో జీవనం గడుపుతున్నారు. ఉన్న ఊరి పై ప్రేమ,తోటి ప్రజల పై మమకారం తో ఏదో ఒక మంచి పని చేయాలనే సదుద్దేశంతో ఒక "వారధి సంఘం" గా ఏర్పడి గ్రామ అభివృద్ధి కోసం గ్రామానికి చెందిన యువకులు తోడ్పాటును అందిస్తున్నారు.దుబాయ్ దేశం లో ఉన్న దాదాపు 56 మంది యువకులు సంఘం గా ఏర్పడి ఈ సంఘం ను నిర్వహించడం జరుగుతుంది.మొదట 2023 సంవత్సరం,మార్చి 12న 20 మంది సభ్యులు 500 దరమ్స్ చొప్పున జమ చేశారు.మొత్తం 56 మంది సభ్యులకు గాను ప్రస్తుతం రూ10 లక్షలకు పైగా మూల నిధి జమ చేసి,వీటిని సంఘ సభ్యుల అత్యవసర ఆర్థిక అవసరాల నిమిత్తం అతి తక్కువ వడ్డీతో అప్పుగా ఇచ్చి,వచ్చిన వడ్డీని గ్రామ అభివృద్ధికోసం,పేద కుటుంబాల సంక్షేమం కోసం ఖర్చు చేస్తూ అందరికీ ఆదర్శంగా నిలుస్తున్నారు.

**పేద కుటుంబాలకు ఆసరాగా..ఆధ్యాత్మిక కార్యక్రమాలకు అండగా వారధి....**

దుబాయ్ వారధి సంఘం సభ్యులు తమ గ్రామానికి,గ్రామ ప్రజలకు సేవ చేయాలని సంకల్పంతో జమ చేసిన మూల నిధి నుండి వడ్డీ రూపంలో వచ్చిన ఆదాయంతో గ్రామంలో పలు అభివృద్ధి పనులకు,సంక్షేమ కార్యక్రమాల నిమిత్తం గ్రామానికి విరాళంగా అందజేస్తూ తమ వంతు సహకారం అందిస్తున్నారు.గత సంవత్సర కాలం నుండి గ్రామం లో వివిధ కారణాలతో,అనారోగ్యం తో మృతి చెందిన పలువురి కుటుంబాలకు దుబాయ్ వారధి సంఘం అండగా నిలుస్తుంది.పలువురి కుటుంబాలకు తలో 10 వేల చొప్పున ఆర్థిక సాయం అందించి, వారి కుటుంబాలకు ఆసరాగా నిలిచారు.అలాగే గ్రామంలో జరిగే ఆధ్యాత్మిక,సామాజిక కార్యక్రమాలకు సైతం వారధి సంఘం విరాళాలు అందించి దైవ భక్తిని,సామాజిక సేవను చాటుకున్నారు.

**ఊరి కోసం,గ్రామ ప్రజల సంక్షేమం కోసం కృషి చేస్తాము**

**- దుబాయ్ వారధి సంఘం సభ్యులు.**

గ్రామం,గ్రామంలోని ప్రజల సంక్షేమం కోసం ప్రవాస భారతీయులమైన మేము కృషి చేస్తామని దుబాయ్ వారధి సంఘం సభ్యులు తెలిపారు.గ్రామంలో పలువురి కుటుంబాలకు దాదాపు 60 వేలు,గ్రామ రామాలయం,దుర్గ మాత ఉత్సవాలకు,సంక్షేమ కార్యక్రమాలకు 65 వేలకు పైగా డబ్బులు అందజేస్తామని,రానున్న రోజుల్లో కూడా మా సంఘం పక్షాన గ్రామ అభివృద్ధికి అధిక మొత్తంలో ఖర్చు పెట్టడానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు.

# పెండింగ్ భూ సమస్యలకు భూభారతితో మోక్షం

**సూర్య గంగాధర**

ధరణి కారణంగా యేండ్ల తరబడి పెండింగ్ లో ఉన్న రైతు భూ సమస్యలకు భూభారతి చట్టం ద్వారా మోక్షం కలగనుందని చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం అన్నారు. సోమవారం గంగాధర మండల కేంద్రంలోని స్థానిక ఎస్.ఆర్ ఫంక్షన్ హాల్ లో నిర్వహించిన భూభారతి నూతన ఆర్ఓఆర్ చట్టంపై అవగాహన కార్యక్రమానికి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం జిల్లా కలెక్టర్ పమేలా సత్పతితో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం మాట్లాడుతూ గత ప్రభుత్వం ప్రవేశపెట్టిన ధరణి చట్టం రైతుల పాలిట శాపంగా మారిందని అన్నారు. ఏ తప్పు చేయకుండానే రైతులను, అధికారులను ధరణి దోషులుగా నిలబెట్టిందని పేర్కొన్నారు. ధరణి చట్టంలోని లోపాలు రైతులు, అధికారుల మధ్య గొడవలు సృష్టించేలా చేశాయని, రైతులను ఆత్మహత్యలకు ఉసిగొల్పాయని అన్నారు. రైతుల పాలిట శాపంగా మారిన ధరణిని తొలగిస్తామని ఎన్నికలకు ముందు తమ పార్టీ మాట ఇచ్చిందని గుర్తు చేశారు. ఈ నేపథ్యంలో ఎంతోమంది మేధావులు, రాజకీయ నాయకులు, రైతు సంఘాల నాయకులు, అధికారులతో తో చర్చించి మెరుగైన ఆర్ఓఆర్ చట్టాన్ని రూపొంది ంచేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నిర్ణయించారని తెలిపారు. వారి సూచనలు, సలహాలు మేరకు భూ సమస్యల శాశ్వత పరిష్కారానికి భారతి చట్టాన్ని ప్రభుత్వం ప్రవేశపెట్టిందని వివరించారు. ఈ చట్టం ద్వారా పేరుకుపోయిన భూ సమస్యలన్నీ పరిష్కారం అవుతాయని అన్నారు. భూభారతి చట్టంలో అప్పీలు వ్యవస్థ ఉండడం ద్వారా రైతులు అన్ని స్థాయిల్లో ఉన్న అధికారులకు అప్పీలు చేసుకోవచ్చని అన్నారు. కోర్టుల చుట్టూ తిరగాల్సిన పనిలేదని చెప్పారు. వారసత్వ భూముల మ్యూటేషన్ కు ఈ చట్టంలో సత్వర పరిష్కారం లభిస్తుందని అన్నారు. 2004లో కాంగ్రెస్ ప్రభుత్వం రూ.72 వేల కోట్ల రుణమాఫీ చేసిన విషయాన్ని గుర్తు చేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని తమ ప్రభుత్వం సుమారు రూ.21 వేల కోట్ల రైతు రుణమాఫీ చేసి, దేశ చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోయిందని పేర్కొన్నారు. గత ప్రభుత్వం వరి వేయొద్దని హెచ్చరిస్తే తమ ప్రభుత్వం వరిని ప్రోత్సహించడంతోపాటు సన్న వడ్లను పండించే రైతులకు క్వింటాలుకు రూ.500 బోనస్ కూడా ఇస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. చొప్పదండి నియోజకవర్గం పరిధిలోని బోయిన్ పల్లి కుడి, కాల్వ ఎడమ కాలువలో నీటిపారుదల వ్యవస్థకు కృత నిశ్చయంతో ఉన్నామని తెలిపారు. నారాయణపూర్ జలాశయ పరిధిలో భూమి కోల్పోయిన వారికి త్వరలో నష్టపరిహారం జమ అవుతుందని అన్నారు. ప్రజల, రైతుల సంక్షేమ తమ ప్రభుత్వ ధ్యేయం అన్నారు.



**భూ సమస్యలపై ప్రభుత్వం స్పష్టమైన మార్గదర్శకాలు**

**- కరీంనగర్ జిల్లా కలెక్టర్ పమేల సత్పతి**

ప్రభుత్వం తీసుకున్న భూభారతి -కొత్త ఆర్వోర్ చట్టం లో స్పష్టమైన మార్గదర్శకాలు రూపొంది ంచ్చి ందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి అన్నా రు. ధరణిలోని పొరపాట్లని సవరించే ందుకు కలెక్టర్ కి మినహా ఏ అధికారికీ అవకాశం లేదని చెప్పారు. దీనివల్ల తాసిల్దార్ స్థాయిలో పరిష్కా ర మయ్యే చిన్న సమస్యలు కూడా వేల సంఖ్యలో పేరుకుపోయేవని అన్నారు. తాను నిధుల్లో చేరేటప్పుడు 11 వేల భూ సమస్యల దరఖాస్తులు పెండింగ్ లో ఉండేవని అన్నారు. చిన్న చిన్న సమస్యలు కూడా తహసిల్దార్లు, ఆర్డీవోలు పరిష్కరించలేని పరిస్థితి ఉండేదని పేర్కొన్నారు. ఆరు నెలల క్రితం ప్రభుత్వం అధికారాలను విభజించడం వల్ల ప్రస్తుతం 2300 దరఖాస్తులు మాత్రమే పెండింగ్లో ఉన్నాయని, వీటిని కూడా త్వరలోనే పరిష్కరిస్తామని అన్నారు. భూభారతి చట్టం ద్వారా ప్రభుత్వం భూ సమస్యలపై స్పష్టమైన మార్గదర్శకాలు ఇచ్చిందని తెలిపారు. ఈ చట్టం ద్వారా పొరపాట్ల సవరణకు అవకాశం ఉందని, మ్యూటేషన్ దరఖాస్తులు త్వరితగతిన పరిష్కారం అవుతాయని తెలిపారు. పెండింగ్లో ఉన్న సాదా బైనమా దరఖాస్తులకు కూడా మోక్షం కలగనుందని అన్నారు. రెండంతల అప్పీల వ్యవస్థతో రైతులు, ప్రజలు భూ సమస్యలపై కోర్టు వరకు వెళ్లవలసిన అవసరం దాదాపు ఉండదని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ కలెక్టర్ లక్ష్మీ కిరణ్, ఆర్డీవో మహేశ్వర్,తహసిల్దార్ అనుపమ, ఎంపీడీవో రాము పాల్గొన్నారు.



## 15 ఏళ్ల సుదీర్ఘ పోరాటంలో న్యాయం గెలిచింది

**సూర్య, వేములవాడ:**

ఆది శ్రీనివాస్ చెన్నమనేని రమేష్ బాబు పౌరసత్వంపై గత దశాబ్ద కాలంగా చేస్తున్న న్యాయపోరాటంలో విజయం సాధించారు. గతంలో చెన్నమనేని రమేష్ బాబుకు 30 లక్షల ఇవ్వాలని హైకోర్టు ఇచ్చిన తీర్పు మేరకు, సోమవారం హై కోర్ట్ అడ్వకేట్ లు వి రోహిత్ రావు ల సమక్షంలో ఆది శ్రీనివాస్ కి 25 లక్షలు జరిమానా అందజేశారు. హైదరాబాద్ లో హై కోర్టులో ఆది శ్రీనివాస్ తరుపున సీనియర్ కౌన్సిల్ వి రవికిరణ్ రావు, వి రోహిత్ రావులు వాదనలు వినిపించారు. డిసెంబర్ 9, 2024 లో మాజీ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ కు వ్యతిరేకంగా హైకోర్టు సంచలన తీర్పు ఇచ్చారు. చెన్నమనేని రమేష్ భారత పౌరుడు కాదని, జర్మన్ పౌరుడని హైకోర్టు తేల్చి చెప్పారు తప్పుడు పత్రాలతో అధికారులు, న్యాయస్థానాలను 15 ఏళ్ల పాటు తప్పుదోవ పట్టించారని హైకోర్టు ఆగ్రహం వ్యక్తం చేసింది. చెన్నమనేని భారత పౌరసత్వాన్ని రద్దు చేస్తూ కేంద్రం తీసుకున్న నిర్ణయాన్ని హైకోర్టు సమర్థించింది. చెన్నమనేనికి 30 లక్షలు చెల్లించాలని హైకోర్టు తీర్పు ఇచ్చింది. 30 లక్షల్లో పిటిషనర్ ఆది శ్రీనివాస్ కు 25 లక్షల రూపాయలు, హైకోర్టు లీగల్ సర్వీసెస్ కమిటీ కి 5 లక్షలు చెల్లించాలని ఆదేశించింది. 2009లో మొదటి సారి వేములవాడ ఎమ్మెల్యేగా చెన్నమనేని రమేష్ విజయం సాధించారు.చెన్నమనేని రమేష్ భారత పౌరుడు కాదని గత 15 ఏళ్లుగా ఆది శ్రీనివాస్ న్యాయ పోరాటం చేస్తున్నారు.ఆది శ్రీనివాస్ న్యాయ పోరాటం కారణంగా 2019లో చెన్నమనేని భారత పౌరసత్వాన్ని రద్దు చేస్తు కేంద్రం నోటిఫికేషన్ ఇచ్చింది.కేంద్ర నోటిఫికేషన్ పైన చెన్నమనేని రమేష్ బాబు హైకోర్టును ఆశ్రయించారు.ఈ పిటిషన్ పైన ఐదేళ్ల పాటు విచారణ జరిగిన అనంతరం జస్టిస్ విజయ్ సేన్ రెడ్డి తీర్పు వెలువరించారు.ఏకంగా కోర్ట్ 30 లక్షలు చెల్లించాలని తీర్పునిచ్చిన కేసులు చరిత్రలో లేవని న్యాయ వర్గాలు అన్నాయి.15 యేళ్ల పాటు పోరాడి ఆది శ్రీనివాస్ విజయం సాధించారు.భారత పౌరుడు కాకున్నా 15 ఏళ్ల పాటు భారత దేశ చట్ట సభల్లో సభ్యుడిగా రమేష్ బాబు కొనసాగారు.నాలుగు సార్లు ఎమ్మెల్యేగా కాకుండా ఆది శ్రీనివాస్ అవకాశాలకు చెన్నమనేని గండి కొట్టారు.కోర్టు తీర్పు పైన అప్పీల్ చేయకుండా తప్పు ఒప్పుకుని 30 లక్షల రూపాయలను చెన్నమనేని రమేష్ బాబు చెల్లించారు.ఈ సందర్భంగా ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ 15 ఏళ్ల సుదీర్ఘ పోరాటంలో న్యాయం గెలిచిందన్నారు.తప్పుడు ధ్రువ పత్రాలతో న్యాయస్థానాలను, ప్రభుత్వాలను చెన్నమనేని రమేష్ మోసం చేసాడని, గతంలో హైకోర్టు చెన్నమనేని రమేష్ భారత దేశ పౌరుడు కాదని తీర్పు ఇచ్చిందని అన్నారు.దింతో పాటు 15 ఏళ్ల పాటు న్యాయస్థానాల్లో పోరాటం చేస్తున్న నాకు 25 లక్షలు, లీగల్ సెల్ కు 5 లక్షలు చెల్లించాలని హైకోర్టు తీర్పు ఇచ్చిందని అన్నారు.`హైకోర్టు తీర్పు నేపథ్యంలో చెన్నమనేని రమేష్ 25 లక్షలు తన న్యాయవాదు ద్వారా డీడీ అందించాదని,5 లక్షలు లీగల్ సెల్ కు కూడా చెల్లించాడ న్నారు.4సార్లు మోసం చేసి గెలిచినా చెన్నమనేని రమేష్ పై క్రిమినల్ కేసులు నమోదు చెయ్యాలని డిమాండ్ చేశారు.ఇప్పటికే డీజీపికి ఫిర్యాదు చేశానని, వేములవాడ ప్రజలకు క్షమాపణ చెప్పాలని నిలదీశారు.2009 నుండి 2023 వరకు అతను ఎమ్మెల్యే కాదని గెజిట్ నోట్ విడుదల చెయ్యాలని, మాజీ ఎమ్మెల్యే కూడా కాకుండా అతనికి ప్రభుత్వం నుండి ఎలాంటి బెనిఫిట్స్ రాకుండా చూడాలన్నారు.తన తరుపున కేసును వాదించిన సీనియర్ కౌన్సిల్ వి. రవి కిరణ్ రావు, రోహిత్ రావులకు ధన్యవాదములు తెలిపారు.

## కొనుగోలు చేసిన ధాన్యం కేటాయించిన రైస్ మిల్లులకు మాత్రమే తరలించాలి

**(మొదటి పేజీ తరువాయి)**

ప్యాక్ సెంటర్ మెట్ల చిట్టాపూర్ ఐకెపి వరి ధాన్యం సెంటర్లను జిల్లా కలెక్టర్ సోమవారం తనిఖీ చేశారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లా డుతూ భారత ఆహార సంస్థ నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలు వచ్చిన ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేయాలని, కొనుగోలు కేంద్రానికి వచ్చిన ధాన్యం తేమ శాతం రెగ్యులర్ గా చెక్ చేయాలని సూచించారు. తాలు లేకుండా ప్యాడీ క్లీనర్ ద్వారా శుభ్రం చేయాలని, నాణ్యత ప్రమాణాలు రాగానే ధాన్యాన్ని కొనుగోలు చేసి సంబంధిత రైస్ మిల్లులకు తరలించాలని ఎలక్ట్రికల్ తూకం ఎప్పటికప్పుడు డేటా ఎంట్రీ చేయాలని తెలిపారు. ధాన్యం తరలింపు సమయంలో కొనుగోలు కేంద్రాల వద్ద హమాలీ వదగళ్ల పడుతాయి కాబట్టి తాటి పత్రల్లు అందుబాటులో తాగునీరు ఉండేలా చూడాలని.ఎలాంటిసమస్యలు రాకుండా ముందస్తుగా ప్లానింగ్ చేసుకో వాలని కలెక్టర్ అధికారులు ఆదేశించారు. ధాన్యం తరలింపు అంశంలో రవాణా సమస్య రాకుండా అవసరమైన లారీలను. కొనుగోలు కేంద్రాల వద్ద అందుబాటులో ఉండేలా చూడాలని అన్నారు . ధాన్యం కొనుగోలు చేసిన వెంటనే ట్యాబ్ డాటా ఎంట్రీ చేయాలని కలెక్టర్ తెలిపారు. ధాన్యం నాణ్యత ప్రమాణాలు పై రైతులకు విస్తృతంగా అవగాహన కల్పించాలని కలెక్టర్ తెలిపారు. గ్రేడ్ ఏ రకం ధాన్యానికి క్వింటాల్ 2320 రూపాయల, సాధారణ రకం ధాన్యానికి క్వింటాల్ 2300 రూపాయలు ఉంటుందని అన్నారు. కొనుగోలు కేంద్రాలకు రైతులు ధాన్యం తీసుకువచ్చిన సీరియల్ నెంబర్ ప్రకారం నాణ్యమైన ధాన్యం కొనుగోలు చేపట్టాలని అన్నారు. జిల్లా కలెక్టర్ వెంట మెట్పల్లి ఆర్డీవో శ్రీనివాస్, డిఆర్డిఓ పిడి రఘువరన్, ఎంపీడీవో ఎమ్మార్వో శ్రీనివాస్, సివిల్ సప్లై అధికారులు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో
## జనరేటివ్ ఏఐపై జాతీయ సదస్సు

**- ముఖ్యఅతిథిగా హాజరైన తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ ఇయర్ ఎడ్యుకేషన్ చైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకృష్ణారెడ్డి**

**సూర్య, గంభీరావుపేట**

మండల కేంద్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో జనరేటివ్ ఏఐపై ఒకరోజు జాతీయ సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తెలంగాణ కౌన్సిల్ ఆఫ్ ఇయర్ ఎడ్యుకేషన్ చైర్మన్ ప్రొఫెసర్ వి బాలక్రిష్ట రెడ్డి హాజరై విద్యా రంగంలో శాస్త్ర సాంకేతిక అభివృద్ధిలో భాగంగా కుత్రిమ మేధస్సు ఏఐ అనువర్తనాలను అనుసంధానం చేసి మారు మూల గ్రామాలలోని కళాశాలను పట్టణ కళాశాలలకు దీటుగా అభివృద్ధి చేయవచ్చని పేర్కొన్నారు. ఎన్ఈపికి అనుగుణంగా ఐసిటీలో ఏఐ టెక్నాలజినీ ఉపయోగించుకొని విద్యారంగాన్ని అభివృద్ధి చేయవచ్చునని, మారుతున్న ప్రపంచానికి అనుగుణంగా 21 సెంచరీ స్కిల్స్ ఉపయోగించుకుని విద్యార్థులు అభివృద్ధి పొందాలని సూచించారు. అదే విధంగా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ వి.విజయ లక్ష్మి మాట్లాడుతూ ఏఐ ద్వారా భవిష్యత్తుకు తగిన విద్యార్థులను తయారు చేయవచ్చున్నారు. దీనిలో భాగంగా విద్యార్థులు పరిశోధన నైతిక విలువలతో పాటు జ్ఞానం పెంపొందించుకోవచ్చని అన్నారు. ప్రొఫెసర్ రామకృష్ణ ఎలమంచిలి ప్రాజెక్ట్ హ్యాండ్లింగ్ గురించి, ఐడియా జనరేషన్, రీసెర్చ్ మెథడాలజీ గురించి తెలియజేశారు. డాక్టర్ పి.కళ్యాణి మాట్లాడుతూ లిటరేచర్ రివ్యూ రీసెర్చ్ మెథడాలజీలో ఎలా చేయాలో తెలియజేశారు. డాక్టర్ స్వాతి మాతుర్ మాట్లాడుతూ లాంగ్వేజి ఏఐ టూల్స్ గురించి వివరించారు. హంట్ మెట్రిక్ సీఈవో అయూబ్ షేక్ మాట్లాడుతూ పిల్లల యొక్క అసెస్మెంట్ అటెండెన్స్ ఎక్ససైజ్ వాల్యూయేషన్ లను ఏఐ టూల్స్ ఉపయోగించి ఏ రకంగా చేయాలో అధ్యాపకులకు తెలియజేశారు. సెమినార్ ఆర్గనైజింగ్ సెక్రెటరీ డాక్టర్ శ్రవణ్ కుమార్ మాట్లాడుతూ ఏఐ టూల్స్ గురించి విద్యార్థులు క్షుణ్ణంగా నేర్చుకొని ఎప్పటికప్పుడు కాలానుగుణంగా మార్పు చెందాలని సూచించారు. ఈ సెమినార్ లో వివిధ కళాశాలల ప్రొఫెసర్లు, పరిశోధకులు, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.





## గర్భిణీలు పోషకాహారం తీసుకుంటేనే, పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా వుంటుంది

**- ఐసిడిఏస్ సిడిపిఓ జి. ఉమారాణి. - గాలిపల్లిలో సామూహిక శ్రీమంతాలు, అక్షరాబ్యాస నిర్వహణ**

**సూర్య, ఇల్లంతకుంట**

గర్భిణీలు పోషకాలు కలిగి వున్న ఆహారాన్ని తీసుకుంటేనే పుట్టబోయే బిడ్డ ఆరోగ్యంగా వుంటుందని రాజన్న సిరిసిల్ల జిల్లా ఐసిడిఏస్ సిడిపిఓ జి.ఉమారాణి సూచించింది. సోమవారం పోషణ పక్షంలో భాగంగా మండలంలోని కందికట్కూరు సెక్టార్ పరిధిలోని గాలిపల్లి అంగన్వాడి కేంద్రంలో పోషణ జాతర, అన్న ప్రాసన, సామూహిక శ్రీమంతాలు, అక్షరాభ్యాసం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆమె మాట్లాడుతూ మహిళ గర్భవతి అని తెలిసినప్పటి నుండి అంగన్వాడి కేంద్రంలో పేరు నమోదు అయినప్పటి నుండి పోషకాహారం తీసుకోవడంతో పాటు ఆరోగ్య సలహాలు, సూచనలు అంగన్వాడి టీచర్ ద్వారా తెలుసుకోవాలని చెప్పారు. ప్రకృతిలో ఉన్న అన్ని రకాల రంగులతో కూడిన ఆహార పదార్థాలను తీసుకోవడం ద్వారా శరీరానికి అవసరమైన అన్ని రకాల ప్రోటీన్లు, విటమిన్లు, ఖనిజాలు శక్తి వనరులు లభిస్తాయని తెలిపారు. సీజన్లో లభించే ఆకుకూరలు, పండ్లు, కూరగాయలను తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. అలాగే తాజా కూరగాయలను మాత్రమే తీసుకోవడం ద్వారా పోషకాలు ఎక్కువ మోతాదులో అందుతాయని సూచించారు. వీటితోపాటు విత్తనాలు మొలకలు, శనగలు పెసర్లు చెక్కులు బొబ్బలు, మొక్కజొన్న విత్తనాలు కూడా తీసుకోవాలని సూచించారు. పాలకూర, మెంతికూర కొత్తిమీర, బచ్చలి కూర, గోంగూర తోటకూర లాంటి ఆకుకూరలను తీసుకోవాలన్నారు. ప్రభుత్వం అంగన్వాడీ కేంద్రాల ద్వారా అందిస్తున్న పోషకాలతో కూడిన వాటిని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. గర్భం దాల్చినప్పటి నుండి బిడ్డ రెండు సంవత్సరాల వయస్సు వచ్చే వరకు బిడ్డకు తీసుకోవలసిన 1000 రోజుల ప్రాముఖ్యత గురించి వివరిస్తూ అవగాహన కల్పించారు. కిశోర బాలికలు రక్తహీనత సమస్యలతో ఇబ్బంది పడకూడదని, హైజిన్ పరిశుభ్రతను పాటించాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రదర్శించిన అనేక రకాల పోషక ఆహారాలు వాటిలో ఉన్న పోషకాల గురించి వివరించారు. అనంతరం శ్రీమంతాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వైద్యాధికారిణి జీవన జ్యోతి, కందికట్కూరు సెక్టార్ సూపర్వైజర్ సూర్యకళ, గాలిపల్లి, నర్సక్కపేట, జవారిపేట, వంతడుపుల, కంది కట్కూరు, పొత్తూరు, తాళ్లపల్లి, పత్తికుంటపల్లె, నారెడ్డి పల్లేల గ్రామాల అంగన్వాడీ టీచర్లు ఏస్.విజయ, డి.విజయ, శారద, ఓ.సునీత, నాగమణి, ఎల్.సునీత, ఎన్.లక్ష్మి, టి.విజయ, అబేదా బాను, కరుణ, రాజేశ్వరి, వనజ, రజిత, జ్యోతి, రాణి, జయ, తిరుమల, పద్మశ్రీ, విజయలక్ష్మి, గర్బవతులు, తల్లులు పాల్గొన్నారు.



## అనుమతి లేకుండా అక్రమంగా ఇసుక తరలిస్తున్న వ్యక్తి అరెస్టు, రిమాండ్

**- ఎస్సై కే శ్రీకాంత్ గౌడ్**

**సూర్య, ఇల్లంతకుంట**

అనుమతి లేకుండా అక్రమంగా ఇసుకను తరలిస్తున్న మండలంలోని పొత్తూరు గ్రామానికి చెందిన ఆకుల తిరుపతి అనే వ్యక్తి ని అరెస్టు చేసి రిమాండ్ చేసినట్లు ఎస్సై కే. శ్రీకాంత్ గౌడ్ తెలిపారు. డిప్యూటీ తహసిల్దార్ సురబీ సత్యనారాయణ పిర్యాదు మేరకు ఇల్లంతకుంట పరిధిలో రాత్రిపూట ఎలాంటి అనుమతి లేకుండా ఇసుక ట్రాక్టర్లు నడుస్తున్నాయానే సమాచారంతో వారి సిబ్బందితో గస్తీ తిరుగుతుండగా మార్చి 31న తెల్లవారు జామున 04:30 గంటల సమయంలో పోత్తూరు బిక్కవాగులో ఆకుల తిరుపతి (35) అనే వ్యక్తి అనుమతి లేకుండా అక్రమంగా తన ట్రాక్టర్లో ఇసుక నింపుతుండగా రెవెన్యూ అధికారులను చూసి ట్రాలీని వదిలేసి ట్రాక్టర్ ఇంజన్ తీసుకొని తిరుపతి పారిపోయాడు. డిప్యూటీ తహసీల్దార్ పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు, తప్పించుకొని తిరుగుతున్న ఆకుల తిరుపతిని, ట్రాక్టర్ ఇంజిన్ను స్వాదీనపరుచుకొని పోలీస్ తరలించి తిరుపతిని రిమాండ్ చేసినట్లు ఎస్సై తెలిపారు.

## అంగన్ వాడి కేంద్రములో పోషణ పక్షం


**సూర్య, బోయినపల్లి**

వరదవేల్లి అంగన్ వాడి సెంటర్ లో పోషణ పక్షం పక్వాడ్ ఉత్సవాలు. శ్రీమంతాలు, అన్న ప్రస్న తేది 21/4/025 అంగలవాడి సెంటర్ పోషణ ఉత్సవాలు ఘనంగా నిర్వహించరు. ఐసిడిఎస్ సుపర్వైజర్ ఈ కార్యక్రుమం కూరగాయలు గార్డన్ పెంపకం యొక్క ఆకుకురలు తిని ఆరోగ్యంగా జీవించాల్ల సూచించారు. ఈ కార్యక్ర వినుత్న, పుష్ప,ఏ ఎన్ ఎం ఆశ వర్కర్లు తిరుమల, సుమలత, గర్భిణి స్త్రీలు, పిల్లలు, బాలింతలు, అంగన వాడి టిచర్ల్స్ వసంత, తల్లులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసానికి విశేష స్పందన

**సూర్య, చందుర్తి**

చందుర్తి మండలంలో రాజీవ్ యువ వికాస్ పథకానికి విశేషస్పందన లభించింది సోమవారం రోజున మండల కేం ద్రంతో పాటు రామన్న పేట గ్రామాలలో దరఖా స్తు చేసుకున్న లబ్ధిదారులకు చందుర్తి మండల పరిషత్ కార్యాలయంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు, మండల ప్రత్యేక అధికారి ఆధ్వర్యంలో ఇంటర్వ్యూలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ప్రదీప్, రుద్రంగి, మల్యాల యూనియన్ బ్యాంక్ అధికారులు, ఏపీఎం రజిత, మండల పరిషత్ జూనియర్ అసిస్టెంట్ రమాదేవి, దరఖాస్తు దారులు పాల్గొన్నారు.



## అంబేద్కర్‌పై అనుచిత వ్యాఖ్యలు చేసిన అగోరిపై చర్యలు తీసుకోవాలి

**- డాక్టర్ బిఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ**

**సూర్య, వేములవాడ**



భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పై మొన్నటి రోజున అనుచిత వ్యాఖ్యలు చేసిన అగోరిపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని అంబేద్కర్ అభిమాన ప్రజా సంఘాల ఆధ్వర్యంలో వేములవాడ పట్టణంలోని పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ దేశ ప్రజలకు రక్షణ కవచంగా రాజ్యాంగాన్ని అందించి ప్రజాస్వామిక దేశంగా ప్రతి జీవికి హక్కులు కల్పించిన మహనీయునిపై ఒక టీవీ ఛానల్ రిపోర్టర్‌తో ఫోన్లో మాట్లాడుతున్న సందర్భంలో అంబేద్కర్ ని ఉద్దేశించి అనుచిత వ్యాఖ్యలు చేసిన అగోరిని చట్టపరంగా శిక్షించాలని వారి అభిప్రాయాన్ని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో జింక శ్రీధర్, మూలే కిషోర్, గుడిసె మనోజ్, రాగుల రాంప్రసాద్, పెంట సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

## గర్భిణీలు అన్ని పోషక ఆహారలతో కూడిన సమతుల ఆహారం తీసుకోవాలి

**సూర్య, బోయినపల్లి**



మండలములోని తడగొండ గ్రామంలో అంగన్వాడి కేంద్రంలో పోషన్ పక్షం వారోత్సవాలు ఐసిడిఎస్ సూపర్వైజర్ నిర్మల ఆధ్వర్యంలో నిర్వహించారు. పోషన్ పక్షంలో భాగంగా గర్భిణీలు అన్ని పోషకాలతో కూడిన సమతుల ఆహారం తీసుకోవాలని సూచించారు. గర్భిణీలకు సామూహిక శ్రీమంతం, అక్షరాభ్యాసం అన్న ప్రసన పోషన్ పక్షంలో నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ నిర్మల, హెల్త్ సూపర్వైజర్ హేమలత, ఏఎన్ఎం వసంత, అంగన్వాడి టీచర్ రాజమణి, ఆశా వర్కర్లు, గర్భిణీలు, తల్లులు, పిల్లలు పాల్గొన్నారు.

## హైదరాబాద్ బయలుదేరిన తెలంగాణ ఉద్యమ ఫోరం కళాకారులు

**సూర్య, వీర్నపల్లి**



హైదరాబాదులోని జిహెచ్ఎంసి ఫంక్షన్ హాలులో తెలంగాణ రాష్ట్ర ఉద్యమ కళాకారుల ఫోరం ఆధ్వర్యంలో సోమవారం జరిగిన ముఖ్య సమావేశానికి వీర్నపల్లి మండల ఉద్యమ ఫోరం కళాకారులు బయలుదేరి వెళ్లారు.. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ. తెలంగాణ ఉద్యమ ఫోరం కళాకారులకు ప్రభుత్వం గుర్తింపు కార్డులు, పింఛన్ సదుపాయం, 250 గజాల ఇంటి స్థలం మొదలగు డిమాండ్లను నెరవేర్చాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల సాంస్కృతిక శాఖ అధ్యక్షులు నేరెళ్ల ముత్యం, వీర్నపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు దర్శనాల లింబాద్రి, ప్రధాన కార్యదర్శి, వీటూరి సతీష్, సీనియర్ కళాకారులు మాడుగుల మల్లేశం, భూత ఎల్లయ్య, రాజ మల్లయ్య, చిదుర నాగరాజు, పోతారం రాములు, జక్కుల నరేష్, ఘనగోని సతీష్ గౌడ్, దేశరాజు మారుతి తదితరులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com



# ఎమ్మెల్యే ఫ్లెక్సీ చింపిన దుండగులను కఠినంగా శిక్షించాలి

## - పోలీస్ స్టేషన్ లో పిర్యాదు చేసిన నాయకులు

**సూర్య,రాయికల్**

పట్టణంలోని కొమురం భీమ్ చౌరస్తాలో మహేందర్ బాబు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీని గుర్తుతెలియని దుండగులు చింపి వేయడం అనాగరిక చర్య అని ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అభిమానులు అన్నారు.ఇట్టి చర్యను ఖండిస్తూ స్థానిక పోలిస్ స్టేషన్ లో ఎస్సై సుధీర్ రావు కు పిర్యాదు చేశారు. అనంతరం ప్రెస్ క్లబ్ లో మీడియా సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా నాయకులు కొండపల్లి రవిందర్ రావు మాట్లాడుతు ప్రభుత్వం తో కలిసి ఎమ్మెల్యే సంజయ్ కుమార్ పని చేయడం నచ్చని వ్యక్తులు బ్యానర్ ను చింపివేశారని,ఇట్టి దుండగులను గుర్తించి కఠినంగా చర్యలు తీసుకోవాలని ఆయన అన్నారు.రాయికల్ మండల చరిత్రలో ఇలాంటి చర్యలు ఎప్పుడు జరగలేవని రాజకీయాలకు అతీతంగా సామరస్యంగా ఉంటామని,కానీ ఇలాంటి చర్యలు పునావృతం అయితే మేము కూడ ప్రతికార చర్యకు పూనుకుంటామని హెచ్చరించారు.అనంతరం మాజీ మున్సిపల్



చైర్మన్ మోర హన్మండ్లు మాట్లాడుతు అభిమాన నాయకుల ఫొటోలతో ఫ్లెక్సీ లను ఏర్పాటు చేసే ఆనవాయితీ కొనసాగుతూనే ఉందనీ,మొన్న శనివారం రాత్రి 11 గంటల తర్వాత ఎవ్వరో దుండగులు,అరాచక వాదులు కావాలని ఫ్లెక్సీ లను చింపి వేసినట్లు తెలిస్తోందనీ,ఎందుకంటే అట్టి ఫ్లెక్సీ బ్యానర్ లు ఫ్రేమ్ లతో ఉంటాయనీ, వాటిని కావాలని మాయం చేశారని అన్నారు. రాయికల్ ప్రాతంలో ఎ రాజకీయ పార్టీ అయినా కలసి మెలసి ఉండే పరిస్థితి ఉందని,అందుకు బిన్నంగా చింపడం అందరూ ఖండించవలసిన విషయం అన్నారు. అరాచక వాదులను గుర్తించి శిక్షించాలని శిక్షించాలని, ఇటువంటివి పునావృతం కాకుండా చర్యలు తీసుకోవాలని, ప్రశాంతంగా ఉన్న రాయికల్ మండలంలో ఇలాంటి ఘటనలు ఎప్పుడు జరగలేవు అని,పోలీసులు వెంటనే చర్యలు తీసుకుంటే ఇలాంటి ఘటనలు జరగవు అని అన్నారు. అనంతరం కోల శ్రీనివాస్ మాట్లాడుతు ఎమ్మెల్యే సంజయ్ కుమార్ అనేక అభివృద్ధి పనులను ప్రభుత్వంతో కలిసి చేస్తుంటే,ఓర్వలేక ఫ్లెక్సీ ని చించడం సరికాదని, రాజకీయంలో సోదరభావం తో ఉండే అన్ని రాజకీయ పార్టీల నాయకులూ ఉంటారని,ఎమ్మెల్యే ఫ్లెక్సీ లను చింపితే రాజకీయంగా ఎదుగలేరని,ప్రజలకు మంచి చేస్తేనే నాయకులుగా గుర్తింపు వస్తుందని అన్నారు. దుండగులపై తగు చర్యలు తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు మహేందర్ బాబు,గన్నే రాజారెడ్డి,రవిందర్ రెడ్డి, నర్సయ్య,జక్కుల చంద్రశేఖర్, మోహన్,శ్రీనివాస్ గౌడ్,సాయిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# అబాకస్ లో రాష్ట్రానికి ఎంపికైన సాయి శ్రీ విద్యా మందిర్ విద్యార్థులు

**సూర్య పెగడపల్లి**

మండలంలోని బతికపల్లి గ్రామంలో సాయి శ్రీ విద్యా మందిర్ లో విద్యనాభ్యసిస్తున్న విద్యార్థులు అబాకస్ లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన నలుగురు విద్యార్థులు ఎస్ మనస్విత్ సాయి, ఏం మనస్విని, బి అభినయశ్రీ, బి హర్షిత్, లు



రాష్ట్రస్థాయికి ఎంపిక పట్ల హర్షం వ్యక్తం చేస్తూ కరస్పాండెంట్ వల్లాల భార్గవి వెంకటరమణ అభినందించారు. ఈ సందర్భంగా కరస్పాండెంట్ ఓల్లాల భార్గవి వెంకటరమణ మాట్లాడుతూ సహజంగా పిల్లలు గణితమంటే భయపడతారు. భయం పోగోడితే చదువుపై ఆసక్తి పెరుగుతుందని, అబాకస్ తో పిల్లల చేతివేళ్లతో లెక్కలను క్యాలిక్యులేటర్ కంటే వేగంగా జమలు, తీసివేతలు, గుణకారాలు చేస్తున్నారని, మా పాఠశాల విద్యార్థులు ఎంపిక పట్ల హర్షణీయమని అన్నారు. రాష్ట్రస్థాయికి ఎంపికైన విద్యార్థులను లెంకలపల్లి తిరుపతి, ఉపాధ్యాయులు పలువురు అభినందించారు.

# వర్షకొండ, ఎర్దండి సబ్ స్టేషన్ లకు విద్యుత్ సరఫరా యధావిధిగా పునరుద్ధరణ

**సూర్య ఇబ్రహీంపట్నం**

శుక్రవారం సాయంత్రం ఇబ్రహీంపట్నం, మేడిపల్లి పడమర సెక్షన్ల పరిధిలో భారీ ఈదురుగాలులు, వడగళ్ల వాన వల్ల 33కెవి లైన్ లో స్తంభాలు విరిగి వర్షకొండ, ఎర్దండి సబ్ స్టేషన్ లకు విద్యుత్ సరఫరా నిలిచిపోయి తాత్కాలికంగా ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేయడం జరిగింది.గత రెండున్నర రోజులుగా ఆరు ఏజెన్సీల ద్వారా 40 మంది కార్మికులు అన్ని



గ్రామాల్లో పనులు చేపడుతున్నారు. విరిగిన165 స్తంభాలు, పడిపోయిన 24 ట్రాన్స్ఫార్మర్లు వల్ల విద్యుత్ శాఖకు సుమారు రూ.40 లక్షల నష్టం వాటిల్లింది. వీటిని సరిచేసే క్రమంలో అధికారులు, సిబ్బంది యుద్ధప్రాతిపదికన శ్రమిస్తున్నారు. సోమవారం మధ్యాహ్నానికి రెండు సబ్ స్టేషన్ లకు ఇబ్రహీంపట్నం ఫీడర్ నుండి యధావిధిగా విద్యుత్ పునరుద్ధరించారు.ఈ పనుల పర్యవేక్షణలో ఎన్పీడీసిఎల్ జిల్లా ఎస్ఈ శాలియా నాయక్, డీఈ లు గంగారాం, రవీందర్, ఏడీఈలు మనోహర్, వరుణ్ కుమార్, జవహర్లాల్ నాయక్, అంజన్ రావ్, రఘుపతి, ఏఈలు సతీష్, ప్రశాంత్, రవి, వివిధ మండలాల సిబ్బంది పనులు నిర్వహిస్తు న్నారు. ఈ సందర్భంగా సిబ్బంది, కార్మికుల కృషిని కొనియాడుతూ, మరో రెండు రోజుల్లో పూర్తి స్థాయిలో అన్ని గ్రామాల్లో పునరుద్ధరణ పనులు చేసి పూర్వపు స్థితిని నెలకొల్పుతామని ఎస్ఈ శాలియా నాయక్ పేర్కొన్నారు.

# అందని ద్రాక్ష లా,ఎస్సీ సంక్షేమ పథకాలు

**పట్టింపులేని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బీఎంఆర్పిఎస్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి అంజయ్య**

**సూర్య కోరుట్ల రూరల్**



ఎస్సీల సంక్షేమం కోసం ప్రవేశపెట్టిన పెట్టిన ఎస్సీ సంక్షేమ పథకాలను గాలికి వదిలేసిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సీల సంక్షేమం కోసం కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ప్రత్యేక శ్రద్ధతో పథకాలను ప్రవేశపెట్టడమే గాని క్షేత్రస్థాయిలో ఎవరికి అందని ద్రాక్ష గా మారిందని, బీఎంఆర్పిఎస్. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వన తడుపుల అంజయ్య ఆక్షేపించారు ఇటీవలే రాష్ట్ర ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన కాంగ్రెస్ సర్కార్ ఎస్సీల సంక్షేమం కోసం ఎస్సీలలో ఉన్న మూడు కేటగిరీలలో ప్రతి ఒక్క లబ్ధిదారునికి 12 లక్షల రూపాయలను పంపిణీ చేస్తుందని మేనిఫెస్టోలో పేరు కు మాత్రమే పెట్టి చేతులకు నీళు వదిలేసిందని, ఇప్పటివరకు దాని ఊసే ఎత్తడం లేదని ముఖ్యమంత్రి ఉప ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మరియు బట్టి విక్రమార్క ప్రత్యేకమైన శ్రద్ధ చూపి రివ్యూ ఏర్పాటు చేసి ఇప్పటికైనా ఆ యొక్క ఎస్సీ. సబ్ ప్లాన్ యొక్క పూర్తి చెయ్యాలని వివరాలను పత్రికా ముఖంగా తెలియజేయవలసిన అవసరం ఉందని అన్నారు అలాగే కేంద్ర ప్రభుత్వం ప్రతి సంవత్సరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ వర్ధంతి జయంతోత్సవాలని ఘనంగా నిర్వహించడమే కానీ కేంద్ర ప్రభుత్వం నుండి ఎస్సీల సంక్షేమం కోసం ఏదైనా కొత్త పథకం ఇప్పటివరకు ప్రవేశపెట్టలేదని అంజయ్య వెల్లడించారు, ఇకనైనా ప్రభుత్వం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పేరు మీద కొత్త పథకాన్ని ప్రవేశపెట్టి అర్హులైన పేదలకు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎస్సి లకుచేయూత నివ్వాలని అంజయ్య అన్నారు.

# ఆయుష్ శాఖ ఆధ్వర్యంలో పోషణ్ పక్వాడ

**సూర్య పెగడపల్లి**

మండలం లోని బతికేపల్లి గ్రామంలో ఆయుష్ శాఖ ఆధ్వర్యం లో కేంద్ర ప్రభుత్వం సూచనల మేరకు అంగన్వాడీ కేంద్రంలో పోషణ పక్వాడా కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా మెడికల్



ఆఫీసర్ న్యూట్రిషన్ ఉపయోగాలు,గర్భిణీలు,బాలింతలు, పిల్లలకు పౌష్టికాహారం అవగాహన కల్పించారు. అనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు యోగ తరగతులను ప్రారంభించారు. ఈ కార్యక్రమం లో మెడికల్ ఆఫీసర్ డా.వినయ కుమారీ,డి పి ఎం శివ కుమార్, ఫార్మశిస్ట్ శ్రీనివాస్,జెడ్పీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు భారతి,యోగ ఇన్స్టక్టర్ వనిత, అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# యాంటీ-నార్కోటిక్స్ బ్యూరో పోస్టర్ల ఆవిష్కరణ

**సూర్య జగిత్యాల ప్రతినిధి**




తెలంగాణ యాంటీ-నార్కోటిక్స్ బ్యూరో డైరెక్టర్ సందీప్ శాండిల్య, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ, తెలంగాణ రాష్ట్ర శాఖ జనరల్ సెక్రటరీ హైదరాబాద్ వారి లేఖ మేరకు జగిత్యాల జిల్లా కేంద్రంలో యాంటీ-నార్కోటిక్స్ బ్యూరో మాదకద్రవ్యాల వ్యతిరేక అవగాహన కార్యక్రమం నిర్వహిస్తున్నారు. ఈ మేరకు యాంటీ-నార్కోటిక్స్ విభాగం, జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో పోలీసు విభాగం, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ ఆధ్వర్యంలో డిగ్రీ కళాశాలల సహకారంతో ఈ నెల 24 న డిగ్రీ కళాశాలల విద్యార్థినీ , విద్యార్థులతో జిల్లా కేంద్రంలోని విరూపాక్షి ఫంక్షన్ హాల్ లో ఉదయం 9-30 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఒక అవగాహనా కార్యక్రమం ఇందుకు సంబంధించిన 7 అంశాలపై జిల్లా స్థాయి పోటీలు నిర్వహిస్తున్నారు. ఆయా పోటీలలో గెలుపొందిన టాప్ -3 లో నిలిచిన వారిని రాష్ట్ర స్థాయి పోటీలకు పంపించనున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం ఎస్ కే ఎన్ ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈ కార్యక్రమంకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించారు. 7 అంశాలపై జిల్లా స్థాయి పోటీలలో పాల్గొనే విద్యార్థినీ విద్యార్థులు పూర్తి వివరాలకోసం కార్యక్రమం కో ఆర్డినేటర్, ఎస్కేఎన్ఆర్ కళాశాల ఎన్ సి సి అధికారి లెఫ్టినెంట్ పృథ్వీరాజ్, సెల్ నం. ०91 99637 70926 లో సంప్రదించగలరని తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ డా ఆశోక్, కళాశాల వైస్ ప్రిన్సిపాల్, అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ ఆడెపు శ్రీనివాస్, ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ జిల్లా శాఖ కార్యదర్శి మంచాల కృష్ణ, సభ్యులు సిరిసిల్ల శ్రీనివాస్, కార్యక్రమం కో ఆర్డినేటర్, కళాశాల ఎన్సిసి లెఫ్టినెంట్ అధికారి పర్లపల్లి రాజు, లెక్చరర్ లు డా. సాయి మధుకర్, అసోసియేట్ ప్రొఫెసర్ డా కె. సురేందర్, అంకం గోవర్ధన్ ,కే. శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు గాలికుంటూ వ్యాధి నిరోధక టీకా వైద్యశిబిరం

**సూర్య కొడిమ్యాల**

కొడిమ్యాల మండలంలోని తిరుమలాపూర్, సంద్రాలపల్లె గ్రామాలలో వర్షాకాలంలో వచ్చే గాలికుంటూ వ్యాధులకు గాను వ్యాధినిరోధక టీకాలు ఉచితంగా వేయడం జరుగుతుంది. కావున గ్రామ ప్రజలు వారి పశువులకు ఈ అవకాశాన్ని ఉపయోగించుకోగలరని మండల పశువైద్యాకారి రాకేష్ ఒక ప్రకటనలో తెలిపారు

# వేములకుర్తి- ఇబ్రహింపట్నం లింక్ రోడ్డు అనుమతి ఇప్పించండి

## - నిజామాబాద్ ఎంపి అరవింద్ కు బిజెపి నాయకుల వినతి

**సూర్య ఇబ్రహింపట్నం**

జగిత్యాల జిల్లా ఇబ్రహింపట్నం మండలం లోనీ వేములకుర్తి-ఇబ్రహీంపట్నం గ్రామాల అటవి లో మార్గం లో ఆగిపోయిన లింకు రోడ్డుకు అనుమతులు ఇప్పించి పనులు



ప్రారంభించేలా చూడాలని సోమవారం నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ను వేములకుర్తి గ్రామ బిజెపి నాయకులు కలిసి వినతిపత్రం సమర్పించారు. ఇబ్రహింపట్నం మండల కేంద్రనికి వెళ్ళె లింక్ రోడ్డు 1.4 కిలో మిటర్ల మేర అటవీ శాఖ అనుమతి లేకుండా మార్గమధ్యంలో అగిపోయిందని దాదాపు 7 సవత్సరాలుగా మండల కేంద్రకు వెళ్ళె స్కూల్ విధ్యర్థులు,పలు కార్యలయంకు వెళ్ళె ప్రజలకు తివ్రంగా ఇబ్బంది అవుతోందని తమరు చోరవ చుపి పనులు వెంటనే జరిగేలా అటవిశాఖ అనుమతి ఇప్పించాలని కోరారు. ఈకార్యక్రమంలో జగిత్యాల జిల్లా అధ్యక్షుడు రచకోండ యాదగిరి, రాష్ట్ర నాయకులు డాక్టర్ చిటినేని రఘు, మండల అధ్యక్షుడు బాయి లింగరెడ్డి, నాయకులు కోటగిరి వెంకటస్వామి మాలేపు శ్రీనివాస్ , ఆరె రమేష్, పొన్నం గణేష్,సున్నం రాకేష్ తదితరులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com



# ఎలిగేడు మండలంలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్

**సూర్య ఎలిగేడు**

మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలో చేపట్టిన అభివృద్ధి పనులను సకాలంలో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. సోమవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష, అదనపు కలెక్టర్ డి.వేణుతో కలిసి ఎలిగేడు మండలంలో విస్తృతంగా పర్యటించారు. ఎలిగేడు మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయం, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ప్యాక్స్ ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రం, లాలపల్లి గ్రామంలో జరుగుతున్న ఉపాధి హామీ పనులు, ఎంపిపిఎస్ పాఠశాల, సుల్తాన్ పూర్ గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, నర్సాపూర్ గ్రామంలో ఎంపిపిఎస్, ప్యాక్స్ ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రం కలెక్టర్ పరిశీలించారు. ప్రభుత్వ పాఠశాలలో మౌలిక వసతుల కల్పన కోసం కలెక్టర్ ప్రత్యేకంగా మంజూరు చేసిన నిధులతో చేపట్టిన పనుల పురోగతి వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఎలిగేడు జిల్లా పరిషత్ ఉన్నత



పాఠశాలలు చేపట్టిన డైనింగ్ హాల్, కాంపౌండ్ వాల్ పనులను త్వరగా పూర్తిచేయాలని కలెక్టర్ సూచించారు.లాలపల్లి గ్రామంలో చివరి దశకు చేరుకున్న కాంపౌండ్ వాల్ పనులు పూర్తి చేయాలని, పాఠశాలకు పెయింటింగ్ పనులు సైతం ప్రారంభించాలని కలెక్టర్ తెలిపారు. వేసవి దృష్ట్యా ఉపాధి హామీ పని ప్రదేశాలలో అవసరమైన జాగ్రత్తలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. అక్కడ పూర్తి చేసుకున్న డైనింగ్ హాల్, కాంపౌండ్ వాల్ పనులను పరిశీలించారు. నర్సాపూర్ గ్రామంలో ఎంపిపి ఎస్ పాఠశాలలో ఫ్లోరింగ్, విద్యుత్ పనులు, పేయింటింగ్ పూర్తయ్యాయని కలెక్టర్ తెలిపారు. ఎలిగేడు, నర్సాపూర్ గ్రామాలలో ప్యాక్స్ ద్వారా ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. ప్రతి ధాన్యం కొనుగోలు కేంద్రంలో తప్పనిసరిగా ప్యాడీ క్లీనర్ ఏర్పాటు చేయాలని కలెక్టర్ సూచించారు. శుభ్రం చేసిన ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు చేసి రైస్ మిల్లులకు తరలించాలని కలెక్టర్ ఆదేశించారు. భారత ఆహార సంస్థ నిర్దేశించిన నాణ్యత ప్రమాణాలు, తేమ శాతం ఉన్న ధాన్యాన్ని వెంటనే కొనుగోలు చేసి రైస్ మిల్లులకు తరలించాలని, ఆ వివరాలను ఎప్పటికప్పుడు ఆన్ లైన్‌లో నమోదు చేయాలని అన్నారు. హార్వెస్టర్లతో వ్యవసాయ అధికారులు ప్రత్యేకంగా సమావేశం నిర్వహించి పంటలు పచ్చి మీద ఉన్నప్పుడు కోతలు చేయవద్దని అవగాహన కల్పించాలని అన్నారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ అదనపు వేణు,జిల్లా పౌర సరఫరాల అధికారి రాజేందర్, డి.యం. శ్రీకాంత్, ఎలిగేడు మండల తహసిల్దార్ బషీర్, ఎంపీడీవో భాస్కర రావు, మండల పంచాయతీ అధికారి కిరణ్, సంబంధిత అధికారులు, ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ రజతోత్సవ సభ పోస్టర్ ఆవిష్కరించిన మాజీ ఎమ్మెల్యే దాసరి

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

ఈనెల 27న వరంగల్‌లో జరిగే బిఆర్ఎస్ రజితోత్సవ బహిరంగ సభ పోస్టర్‌ను పెద్దపల్లిలో సోమవారం మాజీ ఎమ్మెల్యే దాసరి మనోహర్ రెడ్డి స్థానిక నాయకులతో కలిసి ఆవిష్కరించారు. అనంతరం ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ రజతోత్సవ సభకు పెద్దపెల్లి నియోజకవర్గం నుండి సుమారుగా పది వేల మందిని తరలించేందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.బిఆర్ఎస్(టిఆర్ఎస్) పార్టీ ఆవిర్భవించి 25 సంవత్సరాలు కావస్తున్న తరుణంలో రజతోత్సవ సభ ను పండుగలా జరుపుకోవడానికి ఏర్పాట్లు సాగుతున్నాయని అన్నారు. తెలంగాణలో మళ్లీ తిరిగి టిఆర్ఎస్ పార్టీ నీ అధికారంలోకి తీసుకురావడానికి ప్రజల్లో



ఉత్సాహాన్ని కల్పించేందుకు ఈ రజతోత్సవ సభను ఏర్పాటు చేయడం జరిగిందని పేర్కొన్నారు. బిఆర్ఎస్ పార్టీ అంటేనే తెలంగాణ బిడ్డల పార్టీ అని, తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక అని తెలంగాణ ఉద్యమం సమయంలో ప్రజలంతా ఏకతాటిపైకి వచ్చి ఏ విధంగా ఉద్యమంలో పాల్గొన్నారో మళ్లీ అదే విధంగా రాష్ట్రంలో బిఆర్ఎస్ పార్టీని అధికారంలోకి తీసుకురావడం కోసం కదలి రావాలని కోరారు. పెద్దపల్లి నియోజకవర్గంలోని అన్ని గ్రామాల నుండి నాయకులు, కార్యకర్తలు, ప్రజలు సభకు హాజరయ్యేందుకు ఆర్టీసీ, ప్రవేటు బస్సులను, ఇతర వాహనాలను కూడా ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సుల్తానాబాద్ మాజీ ఎంపీపీ తానిపర్తి బాలాజీ రావు, పెద్దపల్లి, ఓదెల మండల అధ్యక్షులు మార్కు లక్ష్మణ్, ఐరెడ్డి వెంకట్ రెడ్డి, పెద్దపల్లి పట్టణ అధ్యక్షులు ఉప్పు రాజ్ కుమార్, బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బండారి శ్రీనివాస్ గౌడ్, తానిపర్తి మోహన్ రావు, సయ్యద్ ముబీనుద్దీన్, నిదానపురం దేవయ్య, పూదరి చంద్రశేఖర్, నెత్తెట్ల సతీష్, కమటపు శ్రీధర్, ప్రేమ్, శ్రీకాంత్, బైరం నటరాజ్, అతిక్, ముబాసిదర్,ఆదిల్ పాల్గొన్నారు.

## రేణుకా ఎల్లమ్మ తల్లికి జలాభిషేకం

**సూర్య కాల్వ శ్రీరాంపూర్**

కాల్వశ్రీరాంపూర్ మండలంలోని గంగారం గ్రామంలో గౌడ కులస్తుల ఆరాధ్య దైవమైన శ్రీ రేణుక ఎల్లమ్మ కొలుపులో భాగంగా రెండవ రోజు సోమవారం రేణుక ఎల్లమ్మ తల్లికి జలాభిషేకం నిర్వహించారు. మహిళలు ఏకరూప దుస్తులు ధరించి మంగళ హారతులతో, గౌడ అన్నలు సాంప్రదాయ దుస్తులు ధరించి బిందెలతో పంబాల పూజార్ల విన్యాసాలతో ఊరేగింపుగా వెళ్లి రేణుక ఎల్లమ్మ తల్లికి జలాభిషేకం నిర్వహించారు.అనంతరం ఇండ్లు జోగు ఎత్తట కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా గౌడ సంఘం గ్రామ శాఖ అధ్యక్షులు మేడి అశోక్



గౌడ్ మాట్లాడుతూ శ్రీ రేణుక ఎల్లమ్మ కొలుపు ఆదివారంతో ప్రారంభమై మంగళవారం రోజున రేణుక ఎల్లమ్మ బోనాలతో ముగుస్తుందని అన్నారు. రేణుక ఎల్లమ్మ తల్లికి జలాభిషేక కార్యక్రమం నిర్వహించామని రేపు మంగళవారం సాయంత్రం ఐదు గంటలకు రేణుక ఎల్లమ్మ బోనాల కార్యక్రమం ఉంటుందని గ్రామ, మండల, ప్రజలు, ప్రజాప్రతినిధులు అధిక సంఖ్యలో బోనాల కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని అశోక్ గౌడ్ కోరారు.ఈ కార్యక్రమంలో గౌడ కుల సంఘం గ్రామ శాఖ అధ్యక్షులు మేడి అశోక్ గౌడ్, ఉపాధ్యక్షులు పెరుమండ్ల కనకయ్య, తాళ్ల పెల్లి శ్రీనివాస్, మేడి తిరుపతి, మేడి శ్రీనివాస్, ఏరుకొండ శ్రీనివాస్, మేడి రాయమల్లు, మేడి సతీష్, గర్వందుల భూమయ్య, పాలకుర్తి పరశురాములుగౌడ్, వీరగోని రమేష్ గౌడ్, కొక్కిస దేవేందర్ గౌడ్, మేడి రాజయ్య, ముంజాల శ్రీనివాస్, మేడి దేవేందర్, పూజారులు ఏరుకొండ సమ్మయ్య, ఏరుకొండ కొమురయ్య, గౌడ కులస్తులు, మహిళలు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## విద్యార్థులను అన్ని రంగాల్లో తీర్చిదిద్దాలి

**- ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి**

**సూర్య- సుల్తానాబాద్**



ప్రస్తుత డిజిటల్ యుగంలో విద్యార్థులను అన్ని రంగాల్లో తీర్చిదిద్దాలని ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి అన్నారు. సోమవారం స్థానిక ఆల్ఫోర్స్ పాఠశాలలో యూకేజీ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే నిర్వహించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ నిష్ణాతులైన అధ్యాపకులచే నిత్య శిక్షణతో విద్యార్థులకు తర్ఫీదునిస్తున్నామని, దీంతో గ్రామీణ ప్రాంత విద్యార్థులు సైతం కార్పొరేట్ స్థాయి విద్యార్థులతో పోటీ పడుతున్నారని సంతోషం వ్యక్తం చేశారు. యూకేజీ విద్యార్థులు ఇంగ్లీష్ భాష పై పట్టు సాధిస్తూ ఎంతో అద్భుతంగా మాట్లాడుతున్నారని అభినందించారు. అనంతరం విద్యార్థులకు సర్టిఫికెట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్‌తో పాటు విద్యార్థిని విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## నాణ్యత ప్రమాణాలు పాటించకపోతే చర్యలు తప్పవు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**



పట్టణంలోని హెూటళ్లలో, బేకరీ, స్వీట్ షాపులలో నాణ్యత ప్రమాణాలు పాటించక పోతే చర్యలు తప్పవని పెద్దపల్లి మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేశ్ హెచ్చరించారు. సోమవారం కమిషనర్ ఆదేశాల మేరకు పట్టణంలోని పలు స్వీట్ దుకాణాలు, బేకరీ షాప్‌లలో మున్సిపల్ అధికారులు ఆకస్మిక తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా నాణ్యత ప్రమాణాలు పాటించకుండా ఆహార పదార్థాలను తయారు చేస్తున్న దుకాణ యజమానులకు తొమ్మిది వేల రూపాయల జరిమానా విధించారు. ఆహార పదార్థాలను అధిక ధరలకు విక్రయించిన, షాపుల పరిసరాల్లో పరిశుభ్రత పాటించకపోయిన చర్యలు తీసుకుంటామని ఈ సందర్భంగా కమిషనర్ హెచ్చరించారు. తనిఖీలలో జూనియర్ అసిస్టెంట్ రమాకాంత్,వార్డ్ ఆఫీసర్లు అనిల్, శ్రీనివాస్, ప్రదీప్ పాల్గొన్నారు.

## ఉపాధ్యాయురాలకు కలెక్టర్ సన్మానం

**సూర్య ఎలిగేడు**



సుల్తాన్ పూర్‌లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో విధులు నిర్వహించి పదవి విరమణ పొందుతున్న ఉపాధ్యాయురాలు వావిలాల సంధ్యారెడ్డిని సోమవారం పెద్దపెల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష శాలువా కప్పి సత్కరించారు. విద్యార్థులను తీర్చిదిద్దే మహెూన్నతమైన వృత్తి ఉపాధ్యాయ వృత్తి అని పలువురు కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి నరేంద్ర చారి,మాజీ సర్పంచ్ హర్షనపల్లి వెంకటేశ్వరరావు, మాజీ ఉపసర్పంచి ఆకుల హరీష్ గౌడ్, మాజీ ఎంపీపీ తానిపర్తి స్రవంతి, బిమోహన్ రావు, ఉపాధ్యాయులు, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

## ప్రశాంతంగా ఓపెన్ స్కూల్ పరీక్షలు

**సూర్య పెద్దపల్లి ప్రతినిధి**

జిల్లాలో తెలంగాణ ఓపెన్ స్కూల్ ఎస్.ఎస్.సి & ఇంటర్ పరీక్షలు ప్రశాంతంగా జరుగుతున్నాయని జిల్లా విద్యాశాఖ అధికారి డి మాధవి సోమవారం తెలిపారు.ఈనెల 20 నుంచి 26 వరకు ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12:00 వరకు మధ్యాహ్నం 2.30 నుంచి సాయంత్రం 5.30 గంటల వరకు రెండు సెషన్స్‌లలో ఓపెన్ స్కూల్ ఎస్.ఎస్.సి & ఇంటర్ పరీక్షలు జరుగుతున్నాయని, ఎస్.ఎస్.సి కోసం 1 పరీక్షా కేంద్రం, ఇంటర్మీడియట్ కు 3 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు.ఫ్లయింగ్ స్క్వాడ్ బృందాలు 4 సెంటర్లను సందర్శించారని తెలిపారు. 10వ తరగతి పరీక్షకు 286 మంది విద్యార్థులు హాజరు కావల్సి ఉండగా 251 మంది విద్యార్థులు హాజరయ్యారని, ఇంటర్ పరీక్షకు 621 మంది విద్యార్థులు హాజరు కావల్సి ఉండగా 562 మంది విద్యార్థులు హాజరయ్యారని పరీక్షలు సజావుగా జరిగా యని ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు, మాల్ ప్రాక్టీస్ జరగలేదని జిల్లా విద్యాశాఖ అధికారి పేర్కొన్నారు.

## పోషణ్ పక్షంలో భాగంగా చిన్నపిల్లలకు అక్షరాభ్యాసం

**సూర్య మంథని**



మంథని మండలం చిన్నఓదాల గ్రామం అంగన్ వాడి కేంద్రంలో పోషణ్ పక్షంలో భాగంగా చిన్న పిల్లలకు అక్షరాభ్యాసం చేయించారు.ఈ సందర్భంగా సూపర్ వైజర్ అనిత,అంగన్ వాడి టీచర్ దువ్వాసి శారద పిల్లలతో కలిసి ప్రతిజ్ఞ చేపించి, పిల్లల ఎదుగుదల కోసం బరువులు కొలుచుకొని, ప్రీ స్కూల్ ఆట వస్తువులపై అవగాన కల్పించారు.ఈ కార్యక్రమంలో లింగాల హర్షిత, దువాసి లక్ష్మి,బూర్ల సరిత,దుంద్ర శ్రీలత, కాయితోజు సుగుణ, లింగాల పద్మలు పాల్గొన్నారు.

# భూసమస్యల పరిష్కారమే లక్ష్యంగా భూభారతి చట్టం

## - రైతు భూములకు పూర్తి భరోసా - జిల్లా కలెక్టర్ సత్యప్రసాద్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

రైతుల భూములకు భరోసా కల్పించే చట్టం భూ భారతి చట్టమని జిల్లా కలెక్టర్ సత్య ప్రసాద్ అన్నారు. శనివారం మెట్పల్లి మండలంలోని విదిత్ రెడ్డి గార్డెన్లో అనంతరం గొల్లపల్లి మండ లంలోని రైతు వేదికల్లో రాష్ట్ర ప్రభుత్వం తీసుకు వచ్చిన తెలంగాణ భూభారతి చట్టంపై ఏర్పాటు చేసిన అవగాహన సదస్సుకు ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ ధర్మపురి శాసనసభ్యుల తో కలిసి కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ అల్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడు తూ ప్రజా ప్రభుత్వం ప్రవేశపెట్టిన నూతన ఆర్ ఓ ఆర్ చట్టం భూభారతి భూ సమస్యలు పరి ష్కారం అవుతాయని ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ అన్నారు.జిల్లా కలెక్టర్ మాట్లాడు తూ ప్రజల కోసం, ప్రత్యేకించి రైతులకు వారి భూములపై భరోసా కల్పించేందుకు రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకొచ్చిందని తెలిపారు. ధరణి పోర్టల్లో లేని అనేక సమ స్యలకు పరిష్కారం భూభారతి చట్టం ద్వారా దొరుకుతుందని, జూన్ 2 నుండి ఆన్లైన్లో భూభా రతి చట్టం పోర్టల్ పనిచేస్తుందని తెలిపారు. భూములకు సంబంధించిన సమస్యలపై రైతులు దరఖాస్తు చేసుకోవ చ్చని, ఏదైనా సమస్య పరిష్కారానికి దరఖా స్తు చేస్తే నిర్దేశించిన సమయంలో పరిష్క రించడం జరుగుతుం దని తెలిపారు. ధరణిలో వ్యవసాయ సబ్ డివిజన్పై ఎలాంటి ప్రస్తావన లేదని, భూభారతి చట్టంలో సబ్ డివిజన్స్పై ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిం దన్నారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ 31న భూభారతి చట్టంలోని నిబంధనల ప్రకారం రికార్డులను అప్డేట్ చేయడం జరుగుతుంద న్నారు. రైతులు ఇకపై బ్యాంకు రుణాలకు వెళ్ళినప్పుడు భూములకు సంబంధించిన కాగితా లను సమర్పించాల్సిన అవసరం లేదని, భూభా రతి పోర్టల్లో నమోదైన రికార్డుల ఆధారంగానే బ్యాంకు రుణాలు ఇస్తారని తెలిపారు. భూభారతి చట్టంలోని ముఖ్యమైన అంశాలను వివరిస్తూ భూభారతి చట్టంలో మ్యుటేషన్లు ఆటోమేటిక్గా



అవుతాయని ,30 రోజుల్లో మ్యుటేషన్ కాకపోతే 31వ రోజు ఆటోమేటిగ్గా మ్యుటేషన్ జరుగుతుం దన్నారు. భూ భారతి అంశాలను రైతులు ఇతర రైతులతో పంచుకోవాలని, చట్టంపై అందరికీ పెద్ద ఎత్తున అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు.భూభారతి చట్టంలోని అంశాల కు సంబంధించి ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే ఆర్డిఓ కార్యాలయాల్లో ఫిర్యాదుల విభాగాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఇక్కడ ఫిర్యాదులను సమర్పించి పరిష్కరించుకో వచ్చని, ఒకవేళ రైతులకు ఎవరికైనా న్యాయసహా యం అవసరమైతే ఉచిత న్యాయ సహాయాన్ని కూడా ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని కలెక్టర్ తెలిపారు. భూ భారతి చట్టం ద్వారా భూములకు సంబం ధించిన అవినీతిని అరికట్టి, రెవెన్యూ శాఖను బలోపేతం చేయడానికి ఉపయోగపడుతుంద న్నారు. ఈ కార్యక్రమంలో మెట్పల్లి రెవెన్యూ డివిజన్ అధికారి ది శ్రీనివాస్,జగిత్యాల రెవెన్యూ డివిజన్ అధికారి మధుసూదన్, మెట్పల్లి తహసీ ల్దార్ ప్రతినిధులు సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## ఘనంగా మంత్రి పొన్నం వివాహ వార్షికోత్సవ వేడుకలు

**సూర్య కరీంనగర్ టౌన్**



రాష్ట్ర రవాణా శాఖ, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ వివాహ వార్షికోత్సవ వేడుకలు యువజన కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి మొహమ్మద్ అజీమ్ గారి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించ డం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా యువజన కాంగ్రెస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, జిల్లా ఇంచార్జి అమీర్ అజ్జు ముఖ్య అతిథిగాగా పాల్గొన్నారు. కరీంనగర్లోని ఒక వృద్ధ ఆశ్రమంలో వృద్ధులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. అనంతరం పండ్లు పంపిణీ చేశారు. అలాగే వారు మాట్లా డుతూ వారి దాంపత్య జీవితం చిరకాలం ఆనందంగా, ఆరో గ్యంగా, సంపూర్ణంగా కొనసాగాలని కోరుకుంటూ, వారు నాయకత్వం వహిస్తున్న ప్రతి రంగంలో విజయాలను సాధించాలని ఆశిస్తున్నాము అన్నారు. అలగే వారి జీవిత మార్గదర్శకత, కుటుంబ విలువలు, మరియు సామాజిక సేవల పట్ల ఉన్న నిబద్ధత అన్ని వర్గాలకు ప్రేరణగా నిలుస్తున్నా యి అని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు కిమ్ ఫాహద్, గుర్రం వాసు, జిల్లా ప్రధాన కార్యదర్శులు తాళ్లపల్లి శ్రీకాంత్, బత్తిని విష్ణు, కరీంనగర్ అసెంబ్లీ ఉపాధ్యక్షులు అఖిల్, మానకొండూర్ నియోజకవర్గ ఉపాధ్యక్షులు తొర్తి అరవింద్, మండల అధ్యక్షులు గట్టు ప్రశాంత్, నాయ కులు పొన్నం మధు, యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## తప్పిపోయిన బాలుణ్ణి తల్లిదండ్రులకు అప్పగించిన టూ టౌన్ సిఐ

**సూర్య కరీంనగర్**



కరీంనగర్ పట్టణంలోని జ్యోతి నగర్ కు చెందిన వరాల మారు తి అనే బాలు డు ఆడుకుం టూ ఇంటి నుండి బయటకు వెళ్ళినప్పుడు తప్పిపోయాడు. తప్పిపోయిన బాలుడు జ్యోతి నగర్లోని మానస మటన్ షాప్ వద్ద తిరుగుతుండగా అక్కడే చుట్టుపక్కల గల ప్రజలు 100డేలకు ఫోన్ చేసి పోలీసు వారికి ఫిర్యాదు ఇవ్వగా బీసీ సిక్స్ ఏరియాలో పనిచేయుచున్న హోంగార్డ్ నరస య్య తక్షణమే సంఘటన స్థలానికి చేరుకొని అట్టి బాలుని పోలీస్ స్టేషన్ తీసుకుని వచ్చి అతని తల్లిదండ్రులకు కరీంనగర్ టూ టౌన్ సిఐ సృజన్ రెడ్డి అప్పగించారు. అలాగే తక్షణమే స్పందించి బాలుని తన తల్లిదండ్రుల వద్దకు చేర్చిన హోంగార్డ్ నర్సయ్యను అభినందించారు.

## పెద్దపల్లి ఎం.పీ, ఎం.ఎల్.ఏల ఫ్లెక్సీలు చించివేత

**సూర్య సెంటినరీ కాలనీ**



సెంటినరీ కాలనీ లో పలు ప్రాంతా ల్లో పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ, చెన్నూరు ఎం.ఎల్.ఏ గడ్డం వివేక్ పేరుతో స్వర్గీయ మాజీ కేంద్ర మంత్రి గడ్డం వెంకట స్వామి (కాక) పేరుతో వెలసిన ఫ్లెక్సీలను స్థానికులు కొందరు సోమవారం రోజున చించి వేశారు. పన్నూరు క్రాస్ రోడ్డు, జీ.ఎం కార్యాలయం ముందు ఈ ఫ్లెక్సీలు వెలిశాయి. సింగరేణి పెన్షన్ పై ఎం.పి వంశీ కృష్ణ పార్లమెంట్లో గళ మెత్తగా దానికి మద్దతుగా వెలసిన ఫ్లెక్సీ లలో స్థానిక మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ఫోటో లేనందుకు నిరసనగా కొందరు వాటిని చించి వేసినట్లుగా ప్రచారం సాగుతోంది. పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశీ కృష్ణ కు, ఎం.ఎల్.ఏ వివేక్ మధ్య విభేదాలు తార స్థాయి కి చేరుకున్నట్లు తెలిసింది. ఇటీవల మంచిర్యాల లో జరిగిన ఒక సమావేశంలో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ముందే ఎం.ఎల్.ఏ ప్రేమ్ సాగర్ రావు వీరి పై ధ్వజమెత్తారు. అప్పటికే మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వర్గం వారిపై ఆగ్రహం వెలిబుచ్చుతూ, వ్యతి రేక ప్రచారం నిర్వహిస్తున్నారు. పెద్దపల్లి జిల్లా ఉన్నతాధికారి ఒకరు ప్రోటో కాల్ సరిగ్గా పాటించడం లేదని అప్పట్లో ఎం.పి బహిరంగంగా విమర్శిం చిన విషయం విదితమే, సెంటినరీ కాలనీలో ఫ్లెక్సీలు చించివేయడంలో బహిర్గతంగా విభేదాలు బయట పడ్డాయి అని చెప్పవచ్చు.

## డైలీ మార్కెట్లో పునరుద్ధరణ పనులు ప్రారంభం

**- రామగుండం ఎమ్మెల్యే ఆదేశాల మేరకు**

**సూర్య యైటింక్లైన్ కాలనీ**

8 ఇంక్లైన్ కాలనీలో 18 డివిజన్ హనుమాన్ నగర్ డైలీ మార్కెట్ పున రుద్ధరణ లో భాగంగా సుందరీకరణ పనులు ప్రారంభించారు హనుమాన్ నగర్ ప్రాంతంలో గల డైలీ మార్కెట్టు అతి త్వరలో కాలనీ ప్రజలకు ఉప యోగపడే విధంగా అందుబాటులో కి వస్తుంది. రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కాలనీ లో అభివృద్ధి పనులు ప్రారంభం కానున్నాయి ఈ కార్యక్రమంలో 18వ డివిజన్ ఇంచార్జ్ దేవనపల్లి చక్రపాణి, 17వ డివిజన్ ఇంచార్జ్అనుము రాములు, యూత్ కాంగ్రెస్ మోతుకు అవినాష్, సారయ్య, ఎనిమిదో కాలనీ సోషల్ మీడియా ఇన్చార్జ్ మారం కుమార్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## మూడు లీటర్ల గుడుంబా స్వాధీనం కేసు నమోదు

**సూర్య సెంటినరీ కాలనీ**

రామగిరి మండలం బేగంపేట గ్రామం నందు పెట్రోలింగ్ చేయుచుండగా కోటగద్దల రమాదేవి తన ఇంటి వద్ద గుడుంబా విక్రయించడం తో ఎస్సై చంద్రకుమార్ తన సిబ్బందితో యుక్తంగా పట్టుకొని ఆమె వద్ద నుంచి మూడు లీటర్ల గుడుంబా స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్సై చంద్రకుమార్ మాట్లాడుతూ ఎవరైనా గుడుంబా విక్రయించిన, తయారుచేసిన చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

## మృతుడి కుటుంబానికి 25 కిలోల బియ్యం అందజేత

**సూర్య, చొప్పదండి**



చొప్పదండి మండలం రాగంపేట గ్రామం నిరుపేద కుటుంబానికి చెందిన దీకొండ రంజిత్ జేసీబీ (డ్రైవర్) సోమవారం హఠాత్తుగా గుండెపోటుతో మరణించాడు. రంజిత్ మృతి విషయాన్ని తెలుసు కున్న మాజీ గ్రామ కార్యదర్శి శ్రీకాంత్ తనకు శ్రద్ధాంజలి ఘటించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు.అలాగే 25 కిలోల రైస్ బ్యాగ్ అందచేశారు. నిరుపేద కుటుంబానికి సహాయం అందించిన శ్రీకాంత్కు మృతుడి కుటుం బసభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గాయకులు గసికంటి కుమార్, మాజీ అంబేద్కర్ సంఘం అధ్యక్షులు దీకొండ సాగర్, సుద్దాల సాగర్, దీకొండ విద్యాసాగర్, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ పార్టీ బలోపేతం కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలి

**- సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు సృజన్**

**సూర్య, చొప్పదండి**




సిపిఐ పార్టీ బలోపేతం కోసం ప్రతి కార్యకర్త కృషి చేయాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కొయ్యడ సృజన్ కుమార్ పిలుపునిచ్చారు. సోమ వారం చొప్పదండి మండలం రుక్మాపూర్ గ్రామంలో సిపిఐ పార్టీ గ్రామ శాఖ మహాసభ జరిగింది.ఈ సందర్భంగా సృజన్ కుమార్ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో సిపిఐ పార్టీ బలోపేతం కోసం కృషి చేయాలని అందులో భాగంగానే ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి కేంద్రంలో,రాష్ట్రంలో పాలన కొనసాగిస్తున్న వారిని హామీలను అమలు పరుచాలని సిపిఐ ఆధ్వర్యంలో పోరాటాలు చేయాలని అన్నారు.సిపిఐ పార్టీ ఆవిర్భవించి వంద సంవత్సరాలు అవుతుందని,మార్క్సిజం లేనినిజం సిద్ధాంతాలతో సమ సమాజ స్థాపనే లక్ష్యంగా దోపిడీ లేని సమాజం కోసం దేశంలోనే మొట్టమొదటి రాజకీయ పార్టీ సిపిఐ పార్టీ అని తెలిపారు.నాటి నుండి నేటి వరకు కార్మిక,కర్షకుల సమస్యలతో పాటు దేశంలోని అన్ని వర్గాల ప్రజల అభ్యున్నతి కోసం పాటుపడుతూ హక్కుల సాధన కోసం, సమస్యల పరిష్కారం పోరాడుతున్న ఏకైక పార్టీ అని అన్నారు.ఈ సమావే శంలో సిపిఐ జిల్లా కౌన్సిల్ సభ్యులు మచ్చ రమేష్,మండల నాయకులు లంక అజయ్,శ్రీనివాస్ పవన్, సిద్దార్థ,రాజయ్య,కనుకవంశీ పాల్గొన్నారు.

## భవన నిర్మాణ కార్మికుల సమస్యలను పరిష్కరించాలి

**సూర్య కరీంనగర్ టౌన్**



తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని, కార్మిక సంక్షేమమును పూర్తిగా విస్మరించిందని భారతీయ మజ్దూర్ సంఘ్ (తెలంగాణ కన్స్ట్రక్షన్స్) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.మోహన్ రెడ్డి విమర్శిం చారు. కరీంనగర్లో జరిగిన బి ఎం ఎస్ రాష్ట్ర కార్యవర్గ సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వంలో కార్మిక శాఖకు మంత్రి లేదని ఎద్దేవా చేశారు.కార్మిక శాఖ అధికారుల ఇష్టారాజ్యమైందని ఆరోపిం చారు.భవన నిర్మాణ కార్మికులకు చెందవలసిన నిధులను పక్కదారి పట్టిం చేందుకు తీవ్రంగా కృషి చేస్తున్నారని ఆయన ఆరోపించారు.కార్మికులకు కొత్త రూల్స్ పెట్టి లబ్ధిదారులను తీవ్ర ఇబ్బందులకు గురి చేస్తుందని, ఈ విషయంలో కార్మిక శాఖ అధికారులు తీరు మార్చుకోవాలని డిమాండ్ చేశారు. సంవత్సరం కాలంగా బోర్డు నుంచి అందాల్సిన పథకాల రూపా యలు అందట్లేవని వెంటనే నిధులు విడుదల చేయాలని కోరారు.15 సంవ త్సరాల నుండి కార్మికులకు కనీస వేతనం పెంపుకు నోచుకోవట్లేదని, ప్రభు త్వాలు కాలయాపన చేస్తూ కార్మికుల కడుపు కొడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.ఈ సమావేశంలో రాష్ట్రఅధ్యక్షులుసత్యనారాయణ,బి ఎం ఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షులు పప్పుల సురేష్,ప్రదీప్,రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, కరీంన గర్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు పసుల శ్రావణ్,తోర్తి శ్రీనివాస్,మోగిలిపాలెం తిరుపతి,సత్యం తదితరులు పాల్గొన్నారు.

## వడ్డేపల్లిని సన్మానించిన రిటైర్డ్ ఎస్సై పుప్పాల విక్రమ సింహా రావు

**సూర్య సెంటినరీ కాలనీ**



జాతీయ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపల్లి రామచందర్ను ఎన్టీపీసీకి చెందిన రిటైర్డ్ ఎస్సై పుప్పాల విక్రమసింహా రావు మర్యాద పూర్వకంగా కలిశారు.శాలువా కప్పి సన్మానించి పూల బోకే అందించారు.

# నిరుపేదల సొంతింటి కలను సాకారం చేయడమే ప్రభుత్వ లక్ష్యం

**- జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**సూర్య, గంగాధర**

గూడు లేని నిరుపేదల సొంతింటి కలను నెరవేర్చడం కోసమే ప్రభుత్వం ఇందిరమ్మ పథకాన్ని ప్రారంభించిందని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి, ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం అన్నారు. గంగాధర మండలం కురిక్యాల గ్రామంలో లబ్దిదారులు అవుదుర్తి కళాకిషన్, అవుదుర్తి కళ్యాణి ఎల్లయ్య, బాలగోని భాగ్య గంగయ్య, కనుకుంట్ల మహిత రాజశేఖర్,గూడేపు లక్ష్మి రాజయ్య,తీగల మాధవి రాజశేఖర్,ఎలగందుల భాగ్యలు నిర్మించుకుంటున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులను సోమవారం కలెక్టర్, ఎమ్మెల్యే పరిశీలించారు.



ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా పైలెట్ ప్రాజెక్టుగా గంగాధర మండలం కురిక్యాల గ్రామాన్ని ఎంపిక చేసినట్లు, గ్రామంలో అర్హులైన వారికి 100% ఇండ్లను అందజేస్తామన్నారు. ఇందిరమ్మ ఇండ్ల మొదటి విడత ఆర్థిక సహాయం లక్ష రూపాయలు ప్రభుత్వం లబ్దిదారుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసిందన్నారు. అధికారులు, ప్రజాప్రతినిధులు సమన్వయంతో పని చేస్తూ లబ్దిదారులు ఇండ్ల నిర్మాణాన్ని పూర్తిచేసేలా చూడాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ జాగిరపు శ్రీనివాస్ రెడ్డి, సింగిల్ విండో చైర్మన్ వెలిచాల తిర్మల్ రావు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పురుమల్ల మనోహర్, ఎంపీడీవో రాము, పంచాయతీ కార్యదర్శి జ్యోతి తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ సరస్వతీ శిశుమందిర్ పాఠశాల గ్రంథాలయానికి పుస్తకాల బహుమతి

**సూర్య, కరీంనగర్ టౌన్**

స్థానిక కరీంనగర్‌లోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ పాఠశాల గ్రంథాలయానికి పసుల తార-యాదగిరి 34 వేల79 రూపాయల విలువ గల పుస్తకాలను బహుమతిగా అందజేశారు.ఇందుకుగాను



పాఠశాల అధ్యక్షులు బల్మూరి కరుణాకర్ రావు, కార్యదర్శి ఇంజనీర్ కోల అన్నారెడ్డి, సమితి అధ్యక్షులు డాక్టర్ చక్రవర్తుల రమణాచారి, సమితి కార్యదర్శి ఎలగందుల సత్యనారాయణ, విభాగ్ కార్యదర్శి మేచినేని దేవేందర్ రావు, సహ కార్యదర్శి కొండా గంగాధర్, డాక్టర్ ఎలగందుల శ్రీనివాస్(వాసుదేవ హాస్పిటల్), పులాల శ్యామ్, గట్టు శ్రీనివాస్, రాపర్తి శ్రీనివాస్, డాక్టర్ నాళ్ల సత్య విద్యాసాగర్, తాటి రాజేశ్వరరావు, పసుల శశికాంత్-శ్రావణి తదితరులు హర్షం వ్యక్తం చేశారని పాఠశాల ప్రధానాచార్యులు సముద్రాల రాజమౌళి తెలిపారు.

## 25వ సిల్వర్ జూబ్లీ వివాహమా వార్షికోత్సవ శుభాకాంక్షలు

**- సుందరగిరి వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు**

**సూర్య, చిగురుమామిడి**



చిగురుమామిడి మండలం సుందరగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి శ్రీ పొన్నం ప్రభాకర్ గౌడ్, మంజుల దంపతులకు 25వ సిల్వర్ జూబ్లీ వివాహ వార్షికోత్సవ శుభాకాంక్షలు, శుభాభివందనాలు, శతవసంతాలు ఆయురారోగ్యాలతో సుఖసంతోషాలతో క్షేమంగా ఉండాలని మీరు మరెన్నో ఉన్నత పదవులు అధిరోహించాలని తెలుపుతూ వారిపేరు మీద చిగురుమామిడి మండలం సుందరగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించాం,ఇట్టి కార్యక్రమంలో హుస్నాబాద్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కంది తిరుపతిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి జిల్లా అధికార ప్రతినిధి చిట్టి మల్ల రవీందర్,ఐ రెడ్డి సత్యనారాయణరెడ్డి, మైనార్టీ సెల్ అధ్యక్షుడు షాబుద్దీన్,గ్రామ శాఖ అధ్యక్షులు ఎనగందుల లక్ష్మణ్, శ్రీనివాస్ రెడ్డి, కానవేని శివ, కుత్బుద్దీన్, మండల మైనార్టీ సెల్ అధ్యక్షులు షాబుద్దీన్,మాజీ సర్పంచ్ శ్రీ మూర్తి రమేష్, సీనియర్ కాంగ్రెస్ నాయకులు అందే సురేష్, పచ్చిమట్ల జగన్, మార్కెట్ కమిటీ దేవస్థానం డైరెక్టర్లు ఒరుగంటి భారతీదేవి, గందె రాజయ్య, కక్కర్ల రవీందర్, జీల సంపత్, కక్కర్ల వెంకటేశ్వర్లు, శ్రీ మూర్తి రాజు, యువజన కాంగ్రెస్ నాయకులు ఎనగందుల శివ, జీల శ్రీకాంత్, కొమ్ము సందీప్, శ్రీ మూర్తి శ్రీనివాస్,వంతడుపుల బిక్షపతి, లక్ష్మణ్,పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## భూభారతిపై నేడు అవగాహన సదస్సు

**- హాజరుకానున్న జిల్లా కలెక్టర్ పమేల సత్పతి**

**సూర్య, రామడుగు**

రామడుగు మండలం షానగర్ గ్రామంలో లక్ష్మీ గార్డెన్స్‌లో మండల రెవెన్యూ శాఖ ఆధ్వర్యంలో భూభారతి ఆర్ఓఆర్ చట్టంపై రైతులకు ప్రజలకు అవగాహన సదస్సు ఏర్పాటు చేశారు.ఈ సదస్సుకు జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆర్డీఓ కె.మహేశ్వర్ హాజరుకానున్నారు. భూభారతి కొత్త చట్టంపై పలు సమస్యలు పరిష్కరించేందుకు ఈ అవగాహన సదస్సును సద్వినియోగ పరచుకోవాలని రెవెన్యూ అధికారులు తెలిపారు.

## గురుకుల, సైనిక్ స్కూల్లో బాక్స్ టెలిఫోన్ ఏర్పాటు

**సూర్య, చొప్పదండి**



తెలంగాణ ప్రభుత్వం నూతనంగా "ప్రాజెక్ట్ మిత్ర" పేరుతో రెసిడెన్షియల్ పాఠశాలలలో విద్యార్థులు తమ తల్లిదండ్రులతో మాట్లాడేందుకు బాక్స్ టెలిఫోన్లు ఏర్పాటు చేసింది.ఇందులో భాగంగా సోమవారం సాంఘిక సంక్షేమ గురుకుల సైనిక్ పాఠశాల, రుక్మాపూర్‌లో బాక్స్ టెలిఫోన్లు ఏర్పాటు చేశారు. ఈ ఫోన్లు ఏఐ (ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్) ఆధారంగా పనిచేస్తాయని టెక్నీషియన్స్ తెలిపారు.కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ కర్నల్ కె సి రావు, ప్రిన్సిపాల్ జి.కాళహస్తి,శ్రీనివాస్ ఎస్పీపీ,ప్రమోద్ రాజు జెపీపీ,సిబ్బంది,విద్యార్థులు పాల్గొన్నారు.

## ఆటోను ఢీకొట్టిన బైక్

**- ఆటో డ్రైవర్ మృతి**

**సూర్య, వీణవంక**

వీణవంక మండలంలోని ఐలాబాద్ - చల్లూరు గ్రామాల మధ్య సోమ వారం ఆటోను బైక్ ఢీకొట్టిన సంఘటనలో ఆటో డ్రైవర్ కర్నాల నాగరాజు (46) అక్కడికక్కడే మృతి



చెందాడు. పోలీసులు, గ్రామస్థుల కథనం ప్రకారం కరీంనగర్ జిల్లా కేంద్రంలోని కట్టా రాంపూర్‌కు చెందిన కర్నాల నాగరాజు వీణవంక నుండి కరీంనగర్ వైపు వెళ్తున్న ఆటోను వీణవంక వైపు వస్తున్న బైక్‌ను నడుపుతున్న మర్రి రమేష్ అతి వేగంగా, అజాగ్రత్తగా నడిపి ఆటోను ఢీకొట్టగా ఆటో డ్రైవర్ కర్నాల నాగ రాజు అక్కడికక్కడే మృతి చెందాడు. కాగా బైక్ నడిపిన వ్యక్తితో వెనుక కూర్చొన్న మర్రి మల్లేష్‌లకు తీవ్ర గాయాలయ్యాయి. మృతుని భార్య దేవ లక్ష్మీ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తోట తిరుపతి తెలిపారు.

## కాంగ్రెస్ రాష్ట్ర నూతన ఇంచార్జికి సన్మానం

**సూర్య, కరీంనగర్ టౌన్**

గాంధీ భవన్ హైదరాబాద్ లో తెలంగాణ నూతన ఇంచార్జ్ కర్ణాటక రాష్ట్రానికి చెందిన షేకిల్ నవాజ్‌ని మైనారిటీ నేతలు శాల్వాతో సన్మానం చేయడం జరిగింది.అనంతరం 33 జిల్లా



కాంగ్రెస్ మైనారిటీ చైర్మన్స్, స్టేట్ బాడీ కమిటీ సభ్యులతో మీటింగ్ నిర్వహించడం జరిగింది. మీటింగ్ లో మొహమ్మద్ తాజోద్దీన్ మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ మైనారిటీ చైర్మన్ గత 17 నెలల నుండి ఖాళీగా ఉన్నది భర్తీ చేయాలనీ, ముస్లిం మైనారిటీలకు త్వరగా నామినేటె పోస్టులు వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా చైర్మన్ SK అక్బర్ అలీ, జగిత్యాల చైర్మన్ మన్సూర్, సిరిసిల్ల చైర్మన్ సాహెబ్, 33 జిల్లా ల చైర్మన్లు స్టేట్ బాడీ మెంబర్స్ క్రిస్టియన్ ఫైనాన్స్ కార్పొరేషన్ చైర్మన్ దీపక్ జాన్ పాల్గొన్నారు.

## మండల, జిల్లా స్థాయిలో రిసోర్స్ పర్సన్స్‌గా పనిచేయుటకు దరఖాస్తులకు ఆహ్వానం

**సూర్య, కరీంనగర్ ప్రతినిధి**

కరీంనగర్ జిల్లాలో మండల స్థాయిలో, జిల్లా స్థాయిలో రిసోర్స్ పర్సన్స్‌గా పనిచేయుటకు జిల్లా విద్యాశాఖ అర్హత గల ఉపాధ్యాయ అభ్యర్థుల నుండి దరఖాస్తులు కోరుచున్నదని జిల్లా విద్యాశాఖాధికారి జనార్ధన రావు ఒక ప్రకటనలో తెలిపారు.దీనికి అర్హత ఆసక్తిగల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు, ప్రిన్సిపాలులు, స్కూల్ అసిస్టెంట్, LFL HMs, సెకండరీ గ్రేడ్ ఉపాధ్యాయులు తేదీ 24 ఏప్రిల్ సాయంత్రం 5గంటల లోగా దరఖాస్తులను తగిన సర్టిఫికెట్స్ జతపరచి జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంలో అందజేయగలరు. అభ్యర్థులను జిల్లా స్థాయి కమిటీ ఇంటర్వ్యూ, డెమో సెషన్ ద్వారా ఎంపిక చేస్తుందని జిల్లా విద్యాశాఖాధికారి జనార్ధన రావు తెలియచేశారు.పూర్తి వివరాలకు సమగ్ర శిక్ష జిల్లా క్వాలిటీ కోఆర్డినేటర్ కె అశోక్ రెడ్డిని సంప్రదించగలరని తెలిపారు.

## సిఎం రేవంత్ నాయకత్వంలో విద్యా రంగానికి కాంగ్రెస్ సర్కార్ పెద్ద పీట

**- చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం**

**సూర్య, చొప్పదండి**




చొప్పదండి మండలంలోని రుక్మాపూర్ కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల లో 3.25 కోట్లతో అదనపు తరగతి గదులు,ప్రయోగశాలల నిర్మాణానికి చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం సోమవారం శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో తెలంగాణ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత విద్యా రంగానికి అత్యధిక ప్రాధాన్యత కల్పించడం జరిగిందన్నారు. స్వయాన ముఖ్యమంత్రే విద్యాశాఖను పర్యవేక్షిస్తుండటంతో ప్రతీ పాఠశాలలో కావలసిన మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేయడంతో పాటు వాటిని సర్వాంగ సుందరంగా తీర్చి దిద్దామన్నారు. దేశంలోనే తెలంగాణ రాష్ట్రంలో విద్యా రంగానికి అత్యధిక నిధులు కేటాయిస్తూ, పిల్లలకు కడుపు నిండా భోజనం అందించాలని డైట్ ఛార్జీలు పెంచిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అన్నారు.ఈ కార్యక్రమంలో కొండగట్టు ఉత్సవ కమిటీ చైర్మన్,మండల కాంగ్రెస్ అధ్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ కొత్తూరి మహేష్, డీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ కోమటిరెడ్డి పద్మాకర్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు, అధికారులు, కేజీబీవీ పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## బాధితులకు కాంగ్రెస్ నాయకుల పరామర్శ

**సూర్య, హుజురాబాద్ రూరల్**

ఇటీవల వచ్చిన భారీ ఈదురుగాలులకు హుజురాబాద్ మండలం పెద్ద పాపయ్యపల్లి గ్రామంలో రేకుల షెడ్డు కూలిపోయిన బాధిత కుటుంబాన్ని సోమవారం



కాంగ్రెస్ నాయకులు పరామర్శించారు. ఈదురు గాలులకు గుండేటి సరిత - శివకు చెందిన రేకుల ఇల్లు ధ్వంసం అయింది. ఈ సమాచారం తెలుసుకున్న కాంగ్రెస్ ఇంచార్జి ప్రణవ్ బాబు ఫోన్‌లో ఆ కుటుంబాన్ని పరామర్శించి ప్రభుత్వం ద్వారా అందించే ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కొల్లూరి కిరణ్ కుమార్, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పుల్ల రాధ, మిడిదొడ్డి రాజు, పోషు రాజమౌళి, ఇంద్రసేనారెడ్డి, కృష్ణమూర్తి, రాజమౌళి, తలకొక్కుల రవి, ఒడెలు తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధి హామీ పథకంపై సామాజిక తనిఖీల గ్రామ సభలు

**సూర్య, రామడుగు**

రామడుగు మండలంలోని పలు గ్రామాల్లో ఉపాధి హామీ సామాజిక తనిఖీ గ్రామ సభలు సోమవారం ప్రారంభమయ్యాయి.ఈ సందర్భంగా మండలంలోని వెదిర వెలిచాల పందికుంటపల్లి చిప్పకుర్తి కొరటపల్లి గుండి తిరుమలాపూర్ శ్రీరాములపల్లి కొక్కరకుంట రుద్రారం



గ్రామాల్లో సభలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో చేపట్టిన పనుల వివరాలను గ్రామ క్షేత్రస్థాయి అధికారులు చదివి వినిపించారు. అనంతరం గ్రామాలలో చేపట్టిన అభివృద్ధి పనులపై ప్రజలను నుంచి వివరాలు సామాజిక బృందం సభ్యులు తెలుసుకున్నారు. ఈనెల 23న గోపాలరావుపేటలో 24న దేశరాజు పల్లి రామడుగు షానగర్ కిష్టాపూర్ మోతె రంగా సాయిపల్లి లక్ష్మీపూర్ గ్రామాలలో గ్రామసభలు నిర్వహించనున్నట్లు ఎంపీడీవో రాజేశ్వరి తెలిపారు.

## చొప్పదండిలో ఎరువుల దుకాణాలు తనిఖీ

**సూర్య, చొప్పదండి**

చొప్పదండి పట్టణంలోని ఎరువుల దుకాణాలను జిల్లా వ్యవసాయ అధికారి జె. భాగ్యాలక్ష్మి సోమవారం తనిఖీ చేశారు. తనిఖీలో ఎరువుల స్టాక్స్,స్టాక్ రిజిస్టర్ తనిఖీ చేశారు.



# భానుడి భగభగతో " మం(డే)డుతున్న" కాలం..

## - రామడుగులో అత్యధిక 42 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదు..
## - ఉక్కపోతతో ఉక్కిరిబిక్కిరి అవుతున్న జనం..
## - 11 గంటలకే నిర్మానుష్యమవుతున్న రోడ్లు...
## - చల్లటి పానీయాలతో సేద తీరుతున్న జనం..




**సూర్య రామడుగు**

గత పక్షం రోజుల నుండి రోజురోజుకు ఎండలు తీవ్రమవుతున్నాయి.. ఎండాకాలం ఏప్రిల్ నెల లో మొదలైనప్పటికీ సాధారణంగా మే నెలలోనే అత్యధికంగా ఉష్ణోగ్రతలు నమోదవుతుంటాయి.. కానీ ఏప్రిల్ నెలలోనే ఎండలు దంచి కొడుతు న్నాయి.. దీంతో రామడుగు మండలం లోని గుండి గోపాల్రావుపేట వెదిర వెలిచాల దేశరాజుపల్లితోపాటు అన్ని గ్రామాలలో వరి




కోతలు గత పక్షం రోజుల నుండి వరి కోతలు ప్రారంభమయ్యాయి.. ప్రస్తుతం వరి కోతలతో రైతన్నలు బిజీ అయిపోయారు. మరోవైపు చిరు వ్యాపారులు వ్యాపారస్తులు ఎండలు తీవ్రమ వుతున్న పరిస్థితులలో దుకాణాలను ఉదయం ఏడు గంటలకు తెరిచి మధ్యాహ్నం 12 గంటల వరకు మూసివేస్తున్నారు. మరోవైపు రాష్ట్ర విద్యాశాఖ ఆదేశాల మేరకు ప్రభుత్వ ప్రైవేటు పాఠశాలలు ఈ నెల 23 వరకు పనిచేయాలని ఆదేశాలు జారీ చేశారు. ఈ నేపథ్యంలో ప్రస్తుతం పరీక్షలు పూర్తి అయినప్పటికీ ఉపాధ్యాయుల బృందం మాత్రం రోజు ఉదయం వచ్చి మధ్యాహ్నం ఎర్రటి ఎండలో విధులు ముగించుకొని ఇంటికి వెళ న్నారు. కాగా మే నెల రాకముందే ఏప్రిల్ నెలలోనే 21న సోమవారం (మండే)కాలం రామడుగు మండల కేంద్రంలో42 డిగ్రీల అత్యధిక ఉష్ణోగ్రతనమోదయింది... దీంతో భానుడు నిప్పుల కొలిమిలా మారి భగభగ మండిపో తున్నాడు. దీంతో మండలంలోని రైతులు చిరు వ్యాపారులు ఉద్యోగులు తమ పనులను ముగించుకొని ఉదయం 11 గంటల వరకే వరకే ఇండ్లల్లోకి వెళ్లి సేద తీరేందుకు వెళ్లిపోతు న్నారు.. అయినప్పటికీ ఇండ్లలో ఫ్యానులు కూలర్లతో ఉపశమనం పొందాల నుకుంటున్న తీవ్రమైన వడగాలుల తోకూడిన వేడి విపరీతంగా వస్తుందని ప్రజలు తమ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ నెలలోనే ఎండలు మండి పోతుంటే మే నెలలో మరి ఎలా ఉంటుందోనని దిగులు పడిపోతున్నారు.. ఎండల నుండి ఉపశమనం పొందాలని చల్లటి పానీయాలను సేవించినప్పటికీ ఉపశమనం మాత్రం కలగటం లేదని వాపోతున్నారు.

# ఆన్లైన్ సెంటర్లే లక్ష్యంగా మోసాలకు పాల్పడుతున్న ప్రధాన నిందితుడు అరెస్ట్

## - గతంలోని నిందితుడికి సహకరించిన నలుగురి అరెస్టు రిమాండ్
## - నిందితుడిపై దేశవ్యాప్తంగా 38 ఫిర్యాదులు, 45 లక్షలకు పైగా మోసం
## - వివరాలు వెల్లడించిన జిల్లా ఎస్పీ మహేష్ బి గీతే

**సూర్య రాజన్న సిరిసిల్ల**

ఆన్లైన్ సెంటర్లే లక్ష్యంగా సైబర్ మోసాలకు పాల్పడుతున్న ప్రధాన నిందితుడు దాసరి మురళిని అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ మహేష్ బిగితే వెల్లడించారు.ఈ మేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ మహారాష్ట్రలోని భీమండిలో ఫాస్ట్ ఫుడ్ సెంటర్ నడిపించుకునే దాసరి మురళి విలాసాలకు అలవాటు పడి సైబర్ మోసాలకు పాల్పడ్డాడని వెల్లడించారు. తనతోపాటు మరో నలుగురు నిందితులు విలేష్ పటేల్, చిరగ్ రమేష్ పేతడ్, జితేంద్ర సోమాభాయ్, నిలేష్ జై సింగ్ లతో ఒక ముఠాగా ఏర్పడి మోసాలకు పాల్పడ్డాడని ఆయన తెలిపారు. నిందితుడు గతంలో రాజన్న సిరిసిల్ల జిల్లా వేములవాడ పట్టణ పరిధిలోని అగ్రహారంలో గల ఒక ఆన్లైన్ సెంటర్ ను, సిరిసిల్లలోని ఫాస్ట్ ఫుడ్ సెంటర్ ను లక్ష్యంగా చేసుకొని మోసానికి పాల్పడ్డాడని,ఆ యజమానులు వేములవాడ పట్టణ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా పోలీస్ లు కేసు నమోదు చేసి స్పెషల్ టీం ఏర్పాటు చేసి దర్యాప్తు చేపట్టారన్నారు. ఈ కేసులో ఇప్పటికే దాసరి మురళికి సహకరించిన నలుగురు నిందితులను అరెస్టు చేసి రిమాండ్కు తరలించామని ప్రధాన నిందితుని సోమవారం అరెస్టు చేసి అదుపులోకి తీసుకున్నట్లు ఎస్పీ వివరించారు. నిందితునిపై దేశవ్యాప్తంగా ఎన్ సి



ఆర్ పి పోర్టల్ లో ఆన్లైన్ నేరాలకు సంబంధించి 38 కేసులు నమోదయ్యాయని, 45 లక్షలకు పైగా మోసాలకు పాల్పడ్డాడని ఎస్పీ తన ప్రకటనలో తెలిపారు.ఈ సమావేశంలో వేములవాడ టౌన్ ఎస్.ఐ రమేష్, సైబర్ టీం ఆర్.ఎస్.ఐ జునైద్, కానిస్టేబుళ్లు ఇమ్రాన్,షమీ పాల్గొన్నారు.

# డబల్ బెడ్ రూమ్ ఇండ్ల బిల్లుల జాప్యం పై లబ్ధిదారుల ఆందోళన..

## - దేశాయిపేట గ్రామపంచాయతీ ముందు నిరసన - పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలని డిమాండ్

**సూర్య గంభీరావుపేట**

రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండలం దేశాయిపేట గ్రామంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల బిల్లుల జాప్యంపై లబ్ధిదారులు సోమవారం గ్రామ పంచాయతీ కార్యాలయం ముందు నిరసన వ్యక్తం చేశారు. మాజీ మంత్రి ఎమ్మెల్యే కేటీఆర్ దత్తత గ్రామమైన దేశాయిపేట లో 20 ఇండ్లు మంజూరై అందులో 7 ఇండ్లను లబ్ధిదారులు నిర్మించుకున్నారు. ఇల్లు పూర్తయి అందులో కేవలం ఇప్పటివరకు రూ. 1లక్ష రూపాయలు మాత్రమే చెల్లించగా రావాల్సిన 4 లక్షల బిల్లులు నేటి వరకు



అందడం లేదని పలువురు లబ్ధిదారులు ఆవేదన వ్యక్తం చేశారు. 2023 లో ఇల్లు నిర్మించుకున్నామని తెలిపారు. అప్పులు చేసి ఇల్లు నిర్మించుకోగా నేటి వరకు బిల్లులు రాక పుస్తెలు అమ్ముకొని మిత్తి కట్టవలసిన పరిస్థితి నెలకొని ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. పలుమార్లు అధికారుల దృష్టికి తీసుకెళ్లి ఫలితం కనిపించడం లేదని వాపోయారు. రోజు కూలి పని చేసుకుని జీవించే తాము అప్పులు ఎలా చెల్లించాలని ప్రశ్నించారు. పూట గలవడమే కష్టంగా ఉన్న తమకు ఇప్పటి ప్రభుత్వ నాయకులు అధికారులు ప్రస్తుతం నిర్మించే ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో భాగంగా తమకు చెల్లించవలసిన బిల్లులు చెల్లించాలని విజ్ఞప్తి చేశారు. నిరసన వ్యక్తం చేసిన వారిలో కర్రయ్య గారి రాములు, బుద్దుల రేణుక, గంద్ర ప్రమీల లతోపాటు చంద్రకళ, బాపూరావు, దేవదాసు, కిషన్ రావులు పాల్గొన్నారు.

# భూసమస్యలు సత్వర పరిష్కారాని కే భూభారతి

## - జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష

**సూర్య ఎలిగేడు**




భూ సమస్యలతో ఇబ్బంది లను ఎదుర్కొంటున్న రైతులకు మేలు చేసేందుకు ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన భూభారతి చట్టం ద్వారా భూ సమస్యలను సత్వర మే పరిష్కరించ బడతాయని జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఎలిగేడు లోని రైతు వేదికలో జరిగిన భూభారతి- నూతన ఆర్ఓఆర్ చట్టంపై రైతులకు నిర్వహించిన అవగాహన సదస్సులో కలెక్టర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ధరణి స్థానంలో కొత్తగా చట్టాన్ని తీసుకు వచ్చిన భూభారతి చట్టంలో కీలక అంశా లను పొందుపరిచి రైతులకు మేలు చేసేలా హక్కుల రికార్డుల్లో తప్పులు సవరణకు అవకాశం కల్పించిందని చెప్పారు గత ధరణిలో రెవెన్యూ అధికారులకు సవరించే అధికారాలు లేవని ప్రస్తుతం భూభారతి చట్టం ద్వారా రెవెన్యూ పరిధిలోనే రైతుల సమస్యలను పరిష్కరించే విధానాలను పొందుపరిచిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ వేణు, జిల్లా పౌర సరఫరాల అధికారి రాజేందర్, డి. ఎం. శ్రీకాంత్ ఎలిగేడు మండల తాసిల్దార్ బషీరుద్దీన్ , ఎంపీడీవో భాస్కర్ రావు, మండల పంచాయతీ అధికారి కిరణ్, సింగిల్ విండో చైర్మన్ విజయ భాస్కర్ రెడ్డి, సంబంధిత అధికారులు, రైతులు , ప్రజలు,ప్రజా ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

# గ్రీవెన్స్ డే తో బాధితుల సమస్యల పరిష్కారానికి చర్యలు

## - జిల్లా ఎస్పీ అశోక్ కుమార్

**సూర్య జగిత్యాల**



జిల్లాలో ప్రతి సోమవారం ప్రజల సౌకర్యార్థం నిర్వహించే గ్రీవెన్స్ డే లో భాగంగా జిల్లా పోలీసు కార్యాలయంలో జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన 13 మంది అర్జీదారులతో నేరుగా మాట్లాడి, వారి సమస్యలను పరిశీలించారు. ఈ సందర్భంగా సంబంధిత అధికారులతో ఫోన్లో మాట్లాడి, సమస్యల పూర్తి వివరాలను సమర్పించాలని, ప్రతి కేసుపై విచారణ జరిపి తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ ప్రజలకు పోలీస్ శాఖను మరింత చేరువ చేయడం లక్ష్యంగా ప్రజా సమస్యలను పరిష్కరించే విధంగా కృషి చేస్తున్నామని అన్నారు. బాధితుల సమస్యలు తక్షణ పరిష్కారానికి చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. బాధితుల యొక్క ప్రతి ఫిర్యాదును ఆన్ లైన్ లో పొందుపరుస్తూ నిత్యం పర్యవేక్షణ చేస్తున్నట్లు తెలిపారు.

# కొండగట్టు లో గుర్తుతెలియని మహిళ లభ్యం

**సూర్య మల్యాల**



మల్యాల మండలంలోని కొండగట్టు గుట్ట కింద జలబుగ్గ ప్రాంతంలో గుర్తుతెలియని మహిళ(50 55) మృదేహం లభ్యమైనది గ్రామపంచాయతీ సిబ్బంది శానిటైజేషన్ చేస్తున్న సమయంలో గుర్తుతెలియని మహిళ చనిపోయి నట్లు గుర్తించిన సిబ్బంది ముత్యంపేట కారో బార్ పైడిపల్లి రాజేశ్వర్ కు తెలిపారు వెంటనే పోలీసులకు సమాచారం అందించగా ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని పరిశీలించారు కారా బార్ పైడిపల్లి రాజేశ్వర్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టుతున్నట్లు ఎస్ఐ నరేష్ తెలిపారు

# అనారోగ్యంతో సివిక్ కాంట్రాక్టు కార్మికుడు మృతి

**సూర్య సెంటినరీ కాలనీ**

రామగిరి ఏప్రిల్ 20: ఆర్జీ -3 డివిజన్ సెంటినరీకాలనీలో సివిక్ విభాగంలో పనిచేస్తున్న బేగంపేట గ్రామానికి చెందిన కాంట్రాక్టు కార్మికుడు మాతంగి లక్ష్మయ్య (45) అనారోగ్యంతో ఆదివారం మృతి చెందినట్లు బాధిత కుటుంబ సభ్యులు తెలిపారు. గత కొన్నేళ్లుగా సివిక్ (పారిశుద్యం) కార్మికునిగా సెంటినరీ కాలనీ లోని కార్మిక వాడల్లో సేవలందించిన లక్ష్మయ్య మృతి పట్ల సింగరేణిలోని కాంట్రాక్టు కార్మిక సంఘాల నాయకులు తమ ప్రగాఢ సంతాపాన్ని తెలియజేశారు.

# జనగామ గ్రామంలో పలు అభివృద్ధి పనులు ప్రారంభం

## - సింగరేణి కార్మిక కుటుంబాలకు కొద్ది నెలల్లో సురక్షిత మంచినీరు
## - రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్



**సూర్య-గోదావరిఖని**

సింగరేణి ప్రభావిత గ్రామమైన ఇక్కడి జనగామ గ్రామంలో చేపట్టిన పలు అభివృద్ధి పనులకు సోమవారం రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ ముక్కాన్ సింగ్ శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ రామగుండం నియోజకవర్గంలో సింగరేణి ఉద్యోగుల కాలనీలలో మంచినీటి సమస్య తొలగించేందుకు శాశ్వత పరిష్కార మార్గం కోసం సుమారు రూ.25 కోట్ల వ్యయంతో "రాపిడ్ గ్రావిటీ ఫిల్టర్" చేపట్టిన పనులు నిర్మాణ దశలో ఉన్నాయని, కొద్ది నెలల్లోనే పనులు పూర్తి చేసుకొని ప్రారంభించుకోవటం జరుగుతుందని అన్నారు. దీంతో సింగరేణి కార్మిక కుటుంబాలకు సురక్షిత మంచి నీరు అందించడం జరుగుతుందని తెలిపారు. ప్రస్తుతం సింగరేణిలోనే మెదటిసారిగా అతిపెద్ద "రాపిడ్ గ్రావిటీ ఫిల్టర్"ను గోదావరిఖనిలో నిర్మించటం గొప్ప విషయమని ఇందుకుగాను సింగరేణి యాజమాన్యాన్ని ఎమ్మెల్యే అభినందించారు. ఇది పూర్తయితే సింగరేణి సంస్థ పరిధిలోని రామగుండం ఏరియా-1, 2, 3, సెంటినరీ కాలనీ వరకు ఉన్న కార్మికుల కుటుంబాలకు సురక్షిత మంచి నీరు అందుతుందని తెలిపారు. గోదావరిఖని పట్టణంతో పాటు చుట్టూ ఉన్న గ్రామాల అభివృద్దే ధ్యేయంగా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టడం జరుగుతుందని ఇందులో భాగంగా జనగామ గ్రామంలో సింగరేణి నిధులతో పలు అభివృద్ది కార్యక్రమాలను ప్రారంభించు కోవడం జరిగిందని ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ తెలిపారు. సింగరేణి ప్రాభావిత గ్రామాల అభివృద్ధి అభివృద్దే ధ్యేయంగా ప్రజల జీవన ప్రమాణాలను మెరుగుపరచడం లక్ష్యంగా సుమారు రూ.15 లక్షల సింగరేణి నిధులతో దోభి ఘాట్, శౌచాలయం, వాటర్ ట్యాంక్, రెస్ట్ షెల్టర్, బోర్‌వెల్ పనులకు సంబంధించిన శిలాఫలకాన్ని ఆవిష్కరించడం జరిగిందని తెలిపారు. తదుపరి సింగరేణి సి.ఎస్.ఆర్ నిధులు సుమారు రూ.15 లక్షలతో ఐ.కే.పి సెంటర్ ను ఏర్పాటు చేయటం జరిగిందని, ఇప్పుడు ఈ కేంద్రాన్ని రైతులకు అందుబాటులోకి తీసుకురావడం సంతోషంగా ఉందని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమాల్లో ఏఐటియుసి సెంట్రల్ సెక్రటరి కె.స్వామి, డిజీఎం పర్సనల్ డి.కిరణ్ బాబు, ఏరియా ఇంజనీర్ దాసరి వెంకటేశ్వర్ రావు, డిజిఎం ఫారెస్ట్ కర్ణ, ఎస్.సి సివిల్ వర ప్రసాద్, డి.వై.ఎస్.సి సివిల్ వసంత్ కుమార్, నాయకులు ఎండి.ముస్తఫా, రజక సంఘం జిల్లా అధ్యక్షులు పెంద్యాల మహేష్, జనగామ శివ, జనగామ సాయిల్, నారయణ, శ్రీనివాస్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో మాదిగల రిజర్వేషన్ల కోసం లైజనింగ్ అధికారులను నియమించాలి

**సూర్య, యైటింక్లైన్ కాలనీ**



భారత ప్రభుత్వ ఎస్సీ కమిషన్ సభ్యులు వడ్డేపెల్లి రాంచందర్ నమస్కరించి వ్రాయు సింగరేణి కాలరీస్‌లో జీవో నంబర్ 33 అమలు ఎస్సీ రిజర్వేషన్లలో 9% ఉద్యోగులకు తగిన ప్రాధాన్యత తెలుపుట కొరకై 30 సంవత్సరాల మాదిగ రిజర్వేషన్ పోరాటం ఫలితంగా సాక్షాత్తు భారత ప్రభుత్వ ప్రధానమంత్రి మాదిగలది న్యాయమైన సామాజిక అంశంగా భావించి వర్గీకరణకు మద్దతు పలికారు. ఆ తర్వాత దేశ అత్యుత్తమ న్యాయస్థానం సుప్రీం కోర్టు కూడా తమ ధర్మాసనంలో ఏడుగురి న్యాయమూర్తుల చేత ఎస్సీ వర్గీకరణ అమలు చేయుటకు రాష్ట్రాలకు విస్తృత అధికారాలను బదులాయించింది. పై విస్తృత అధికారాల ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం కూడా వర్గీకరణను క్యాబినెట్ ద్వారా అమలుపరిచింది దానికి జీవో నెంబర్ 33 గా మాదిగ ఉద్యోగులకు పరిశ్రమలలో కారణాలలో బొగ్గు గనులలో వివిధ ప్రభుత్వ కర్మాగారాలలో 9% రిజర్వేషన్లలో మాదిగ ఉద్యోగుల ఉప కులాలక అమలుపరచుటకు ఆదేశాలు జారీ చేసింది. సింగరేణి కాలరీస్ కంపెనీలో కూడా మాదిగ కులస్తుల 9% రిజర్వేషన్ అమలుపరిచే టప్పుడు పరిశీలన నిమిత్తము లైజనింగ్ అధికారులను కూడా నియమించాలని తమరికి విజ్ఞప్తి చేస్తున్నాం. సింగరేణి అన్ని ఉద్యోగాల నియమా నియమకాలలో ఎస్సీ 9% జీవో నంబరు 33 ఆధారంగా అమలుపరచుటకు అలాగే ఎస్సీ 9% ఉద్యోగులకు వారి కార్యక్రమాల సంక్షేమ విధానాల కొరకు సింగరేణి అన్ని ఏరియాలలో అసోసియేషన్ కార్యాలయాలు ఏర్పాటు సింగరేణి చైర్మన్ అండ్ డైరెక్టర్‌కు ఆదేశాలు జారీ చేయాలని మిగతా తమ మాదిగ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ 365 /22 కు తగిన గుర్తింపు ప్రాతినిధ్యం ఇవ్వవలసిందిగా తమ దృష్టికి తీసుకువస్తూ తమ ద్వారా సింగరేణి యజమాన్యానికి లిఖితపూర్వకంగా ఆదేశాలు జారీ చేయవలసిందిగా భారతీయ ఎస్సీ కమిషన్ విన్నవించు కోవడం జరిగినది మాదిగ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అస్సోసియేన్ జనరల్ సెక్రటరీ సొప్పదండి దుర్గ ప్రసాద్, అధ్యక్షులు బొంకూరి మోహన్,శ్రవణ్ కుమార్, అద్యపురం చంద్రమౌళి, లక్ష్మి రాజాం, శ్రీనివాస్ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ,పల్లె ప్రకృతి వనాలను, పరిశీలించిన ఎంపీడీవో ఓదెల రామకృష్ణ

**సూర్య కోరుట్ల రూరల్**

చిన్న మెట్టుపల్లి గ్రామంలో ఉపాధి హామీ పనులను ఎంపీడీవో వోదెల రామకృష్ణ పరిశీలించారు. కొలతల ప్రకారము ప్రతి ఒక్కరు కూలి వేతనంగా 307 రూపాయలు అందేవిధంగా పనిచేయాలని ఆయన సూచించారు. పనిజరగే ప్రదేశంలో త్రాగు నీరు, మెడికల్ కిట్ ఉండాలని సెక్రెటరీని ఆదేశించారు, అనంతరము పల్లె ప్రకృతి వనము, నర్సరీ, హెల్త్ సెంటర్, నీటి సరఫరా లేని ప్రాంతాలలో ప్రత్యామ్నాయాలను పరిశీలించారు . వీరి వెంట ప్రేమలత పంచాయితి కార్యదర్శి, రవి కరోబార్, గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# మూడు నెలల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలి

## - పెద్దపల్లి జిల్లా డిఆర్‌డిఓకి వినతి

**సూర్య, సెంటినరీ కాలనీ**



పెద్దపల్లి జిల్లాలో పనిచేసే ఫీల్డ్ అసిస్టెంట్ల మూడు నెలల పెండింగ్ వేతనాలు వెంటనే చెల్లించాలని జిల్లా డిఆర్‌డిఓకి సోమవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేనిఫెస్టోలో పెట్టిన ప్రకారంగా ఎఫ్ టిఈ మరియు పే-స్కేల్, ఉద్యోగ భద్రత, హెల్త్ కార్డులు, ఫీల్డ్ అసిస్టెంట్ల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ భారీ ర్యాలీ నిర్వహించిన అనంతరం వినతి పత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో పెద్దపల్లి జిల్లా అధ్యక్షుడు ప్రసాద్, ఉపాధ్యక్షులు ముప్పి నాగేష్, జిల్లా ప్రధాన కార్యదర్శి వేల్పుల దేవేందర్, మంథని డివిజన్ ఉపాధ్యక్షుడు ఎంజాల సతీష్, రామగిరి మండలం అధ్యక్షుడు పెరవేణి కొమరయ్య, కన్నూరి రాజయ్య, ఎండి జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలకు కంప్యూటర్ విద్యపై అవగాహన కలిగి ఉండాలి

## - జెడ్ పి హెచ్ ఎస్ ప్రధానోపాధ్యాయులు అర్జున్

**సూర్య - కథలాపూర్**



నేటి యుగంలో పిల్లలకు కంప్యూటర్‌పై అవగాహన కలిగి ఉండాలని కథలాపూర్ మండల జెడ్ పి హెచ్ ఎస్ ప్రధానోపాధ్యాయుడు డాక్టర్ అర్జున్ అన్నారు. సోమవారం జిల్లా పరిషత్ పాఠశాలలో కంప్యూటర్ ఆధునీకరణ గదిని విరాలధాత గుండేటి గంగు బాయితో కలిసి ప్రారంభించారు. కంప్యూటర్ గది ఆధునీకరణ కోర్కై పాఠశాల పూర్వ విద్యార్థి గుండెటి ప్రసాద్-మమత దంపతులు విరాళం అందజేశారు.ఈ సందర్భంగా పాఠశాల సిబ్బంది వారిని అభినందించారు. ఈ కార్యక్రమంలో భోగోరి గంగాధర్-లక్ష్మి, ఉపాధ్యాయులు వెంకటేశం, దరందీప్, పులికాంత శశిదర్, ఏడుకొండలు, అశోక్, రాజ్య లక్ష్మి, లక్ష్మి, ఉమాదేవి, నీలిమ, షా హీన, రవీందర్, సుమన్, రామకృష్ణ తదితరులు ఉన్నారు.

# గీత కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట

**సూర్య, సెంటినరీ కాలనీ**



గీత కార్మికులకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని మాజీ ఎంపీపీ మల్యాల రామచంద్ర గౌడ్, గౌడ సంఘం అధ్యక్షుడు నగునూరి నర్సయ్య గౌడ్ అన్నారు. కమాన్ పూర్ మండలంలోని పిల్లి పల్లె వద్ద గల ఎల్లమ్మ గుడి వద్ద బీసీ వెల్ఫేర్ డిపా ర్టెంట్ మరియు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ స్టేషన్ మంథని వారి ఆధ్వర్యంలో కమాన్ పూర్ జూలపల్లి పే రాపల్లి పెంచికలపేట గ్రామాల్లోని గౌడ వృత్తిదారులకు సోమవారం కాటమయ్య రక్షకవచ్ కిట్లపై అవగాహన కల్పించారు. ఇట్టి శిక్షణలో తాటి చెట్టుపై నుంచి ప్రమాదవశాత్తు జారి పడి మరణించకుండా శాశ్వత అంగవైకల్యం ప్రమాదాలు జరగకుండా శిక్షణ ఇచ్చి వారికి కాటమయ్య రక్షణ కవచ్ ఇవ్వడం జరిగింది.

# 25 వసంతాలు పూర్తి సందర్భంగా ప్రశంసా పత్రం అందజేత

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ రెస్క్యూ సర్వీస్‌లో 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర్భంగా రెస్క్యూ ప్రాక్టీస్కు వచ్చిన ఓసీపీ-2 హెడ్ ఓవర్ మెన్ బత్తుల రమేష్ కు ప్రశంసపత్రంను రామగుండం రెస్క్యూ ఇంచార్జ్ సూపరిండెంట్ ఏ.నరసింహామూర్తి అందచేశారు.గత సంవత్సరం డిసెంబర్ నెలలో జార్ఖండ్ రాష్ట్రంలోని దన్ సార్ జరిగిన ఆల్ ఇండియా రెస్క్యూ కాంపిటీషన్ కార్యక్రమంలో సన్మానం చేయడం జరిగిందని, కానీ అనివార్య కారణాల వల్ల ప్రశంసా పత్రం ఇవ్వలేకపోయామని తెలిపారు. ఈ కార్యక్రమంలో రెస్క్యూ బ్రిగేడ్ మెంబర్స్,యాక్టివ్ రెస్క్యూ ట్రైనుడు పర్సన్స్, తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ విధులకు ఆటంకం కలిగించిన వ్యక్తిపై కేసు నమోదు

**సూర్య చందుర్తి**

విధి నిర్వహణలో విధులు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బందిపై దాడికి పాల్పడి విధులకు ఆటంకం కలిగించిన మండలంలోని జోగాపూర్ గ్రామానికి చెందిన అమరబండ ప్రసాద్‌పై కేసు నమోదు చేసి రిమాండ్ పంపినట్లు చందుర్తి ఎస్సై బి అంజయ్య ఒక ప్రకటనలో తెలిపారు. ఎస్సై అంజయ్య తెలిపిన వివరాల ప్రకారం ఈనెల 20న సాయంత్రం వేళ మండలంలోని మరిగడ్డ గ్రామంలో బహిరంగ ప్రదేశంలో మద్యం సేవిస్తున్న వివరాల సేకరణలో భాగంగా బ్లూ కోల్ట్ సిబ్బంది విధులు నిర్వహిస్తుండగా కొమరబండ ప్రసాదం అనే వ్యక్తి పోలీస్ విధులకు ఆటంకం కలిగించడమే కాకుండా ప్రభుత్వ ఆస్తి అయిన ట్యాబ్‌ను ధ్వంసం చేశాడని సిబ్బంది ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి రిమాండ్ పంపాగా కోర్టు 14 రోజుల రిమాండ్ విధించిందని అతనిపై ఇదివరకు పలు రకాల కేసులు నమోదైనయని పేర్కొన్నారు.

# ఈ నెల 23న గుండారం కళాశాలలో ఉద్యోగ మేళా

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్ మండలంలోని గుండారం గ్రామంలో గల ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఈనెల 23 బుధవారం నాడు జాబు మేళ ఉద్యోగ మేళ నిర్వహించడం జరుగుతుందని కళాశాల ప్రిన్సిపాల్ కాశీ మల్ల సుధాకర్ ఒక ప్రకటనలో తెలియజేశారు. హైదరాబాదుకు చెందిన ఎం ఎస్ ఎన్ లేబరేటరి ఆధ్వర్యంలో ఈ జాబ్ మేళా నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఇందులో ఇంటర్ ఎంపీసీ బైపీసీ చదివి 20 ఏళ్ల లోపు వయస్సు గల వారు అర్హులనే పేర్కొన్నారు. ఎంపికైన వారికి నెలకు 15 వేల వేతనంతో పాటు ఉచిత వసతి భోజన సౌకర్యం ఉంటుందని పేర్కొన్నారు. ఉద్యోగం చేస్తూ డిగ్రీ చదివే అవకాశాన్ని కంపెనీ కల్పిస్తుందని ఆసక్తి గలవారు బుధవారం ఉదయం 9:30 గంటలకు గుండారంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో హాజరు కావాలని నిరుద్యోగులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# బొమ్మేన ప్రాథమిక పాఠశాలలో గణిత విద్య బోధన

**సూర్య - కథలాపూర్**

బొమ్మేన ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు కృత్రిమ మేధస్సుతో గణిత విద్య బోధన సోమవారం ప్రారంభించినట్లు ప్రధానోపాధ్యాయులు అంబటి రవి తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ బడుల్లో చదివే విద్యార్థులు పోటీ ప్రపంచంలో భవిష్యత్ అవసరాలకు అనుగుణంగా సంసిద్ధులను చేయుటకు తెలంగాణ ప్రభుత్వం 1 నుండి 5 వ తరగతి విద్యార్థులకు గణితంను కృత్రిమ మేధస్సును ఉపయోగించి కంప్యూటర్ ద్వారా ప్రారంభించడం జరిగిందని అన్నారు. పైలట్ ప్రాజెక్టు కింద ఈ విద్య సంవత్సరం జిల్లాకు 5 ప్రాథమిక పాఠశాలలను ఎంపిక చేయడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎం సాయి రెడ్డి, రమేష్, శివ కృష్ణ, ప్రశాంత్, శిరీష, శ్రావణి, వర్ష, రాజేశ్వరి ఉన్నారు.

# భూభారతి సమావేశానికి రైతులు తరలి రావాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**



కమాన్ పూర్, రామగిరి, మండలాల్లో జరిగే భూభారతి చట్టంపై అవగాహన సదస్సుకు రైతులు భారీ ఎత్తున తరలి రావాలి అని కమాన్ పూర్ వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షుడు ఇనగంటి భాస్కరరావు ఒక ప్రకటనలో కోరారు. రామగిరి మండలంలోని సింగరేణి కమిటీ హాల్లో ఉదయం 10 గంటలకు ఈ సమావేశం నిర్వహించడం జరుగుతుందని అనంతరం కమాన్ పూర్ మండలంలోని నాగారం రైతు వేదిక వద్ద భూభారతి చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ అవగాహన సదస్సుకు పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష హాజరవుతారని పేర్కొన్నారు. కావున ఉమ్మడి కమాన్ పూర్ మండలంతో పాటు రామగిరి మండలాల రైతులు అధిక సంఖ్యలో హాజరు కావాలని కోరారు.

# ఉపాధ్యాయుడి ప్రోత్సాహం-విద్యార్థుల విజయోత్సాహం

- విద్యార్థులను జిల్లాస్థాయి విజేతలుగా నిల్పడంలో విశేష కృషి
- సక్సెస్ స్టోరీస్ తో విద్యార్థుల్లో సెల్ఫ్ మోటివేషన్
- సంకల్పం గట్టిదైతే సక్సెస్ నీవెంటే అంటూ సెల్ఫ్ కాన్ఫిడెన్స్ బిల్డప్
- సంపాదకీయాలతో విద్య విద్యార్థి సామాజిక రాజకీయ అంశాల విశ్లేషణ
- ఎన్జీవోలతో విద్యార్థులకు నగదు ప్రోత్సాహకాలు
- పది విద్యార్థులకై ప్రణాళికాయుత ప్రిపరేషన్తో పది జీపీఏ మీ సొంతం ప్రత్యేక కథనం



**సూర్య కరీంనగర్**

పట్టాలపై లేని రైలును ఎంత నైపుణ్యమున్న డ్రైవర్ అయినా ముందుకు నడిపించలేడన్నది ఎంత వాస్తవమో,ఎంతో నైపుణ్యం ఉన్న విద్యార్థి కూడా ప్రోత్సాహం లేనిదే రాణించలేడన్న మాట కూడా అంతే నిజం.అలాంటి ప్రోత్సాహాన్ని పెట్టుబడిగా మలుచుకుని విద్యార్థులను మండల,డివిజన్,జిల్లా స్థాయివిజేతలుగా నిలపడంలో సఫలీకృతుడయ్యాడు ప్రస్తుతం చెప్పదండి మండలం యుపిఎస్ రేవల్లిలో సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులుగా పనిచేస్తున్న ముల్కల కుమార్.2006 డీఎస్సీలో డైరెక్ట్ స్కూల్ అసిస్టెంట్ గా నియామకమై తొలినాల్లలో జెడ్పిహెచ్ ఎస్ కోనరావుపేటలో పనిచేస్తున్న సమయంలో విద్యార్థుల్లో సెల్ఫ్ మోటివేషన్ కలిగించుటకు,సెల్ఫ్ కాన్ఫిడెన్స్ పెంపొందించుకునేందుకు మహనీయుల ఆదర్శం మనకు అడవిలో ఒక దారి-ఏ ఒక్కరి ఆదర్శం లేని జీవితమే ఒక ఎడారి,క్రమం తప్పక శ్రమించి చూడు-కష్టానికి తగు ఫలితం దొరుకును,ఆత్మవిశ్వాసమే ఒక ఆరనిదివిటి-అది లేని బ్రతుకు ఓ చిమ్మ చీకటి,తపన ఉంటే తన్నుకొచ్చును విజయమే మీ ఇంటికి-తడవకుండా జ్వరమొచ్చును తపించితే నీ ఒంటికి,వాలుకు కొట్టుకుపోయిన వాడికి లోకం జల సమాధి కడుతుంది-ఒడ్డుకు చేరిన వాడికి అదే లోకం ఒంగి సలాం చేస్తుంది..అంటూ తన ప్రసంగాలతో విద్యార్థుల్లో ప్రేరణ, ఆత్మవిశ్వాసం నింపే ప్రయత్నం చేశారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ మరుగుతున్న యువనెత్తుటి రక్తం మీరూ,వేగంగా సాగే ఆలోచనల ప్రవాహం మీరూ,సృజనాత్మక ఆలోచనల సృష్టి మీరూ,చరిత్రను తిరగరాయగల శక్తి సంపన్నులు మీరు అంటూ తన ప్రసంగాలతో మోటివేట్ చేసేవారు. మలిదశ ప్రయత్నంలో భాగంగా విద్యార్థుల్లో అంతర్గత ఆసక్తులైన వ్యాసరచన పోటీలలో నైపుణ్యం పెంపొందించుకునేలా ప్రోత్సహిస్తూ వచ్చారు.జెడ్ పి హెచ్ ఎస్ వీణవంకలో పనిచేస్తున్న సమయంలో మొదటి ప్రయత్నంలోనే 2017లో తెలంగాణకు హరితహారం పై జిల్లా స్థాయి వ్యాసరచనలో అలుగోజు అనూహ్య మండల,డివిజన్,జిల్లా ప్రథమ విజేతగా నిలిచేలా ప్రోత్సహించారు.2019లో బాలల హక్కుల పరిరక్షణపై గుంపుల.దేవకుమార్ జిల్లా ద్వితీయ విజేతగా నిలిచాడు.2022లో మహిళా సాధికారత అనే అంశంపై గుంటి.మణికంఠ జిల్లా ద్వితీయ విజేతగా నిలిచి ?300 నగదు బహుమతి అందుకున్నాడు.ఉదయ్ నందన్ రెడ్డి బర్త్ డే సందర్భంగా నిర్వహించిన వ్యాసరచనలో ?1000 నగదు ప్రోత్సాహకాన్ని మణికంఠ అందుకున్నాడు.గ్రంథాలయ వారోత్సవాలు,పల్లె ప్రకృతి వనం,జాతీయ ఓటర్ల దినోత్సవం,సీజనల్ వ్యాధులు వంటి పలు అంశాలపై నిర్వహించిన మండల స్థాయి వ్యాసరచనలో కౌశిక్,సుస్మిత,శృతి,నీరజ్ లు విజేతలుగా నిలిచేలా కృషి చేశారు.2023 అక్టోబర్ లో యుపిఎస్ రేవెల్లి పాఠశాలకు బదిలీకాగా ఏడవ తరగతి విద్యార్థులను సైతం హైస్కూల్ విద్యార్థులతో పోటీపడేలా ప్రోత్సహించి,రినవేబుల్ రిసోర్సెస్ అనే అంశంపై నిర్వహించిన వ్యాసరచనలోకే.సాహిత్య మండల తృతీయ విజేతగా,ప్రజాస్వామ్యంలో ఓటర్ల పాత్ర పై ఏ.వైష్ణవి మండల ద్వితీయ విజేతలుగా నిలపడంలో సఫలీకృతమయ్యారు.సదిశ ఫౌండేషన్ ద్వారా విద్యార్థులకు ఒక్కొక్కరికి ?1024 అందించేలా కృషి చేశారు.అంబేద్కర్ యువజన సంఘం ద్వారా విజేతలకు నోటుబుక్కులను అందించారు.



నీపై నీకే నమ్మకమే లేకుంటే-నీలో ఉన్నా సరే జీవం నీవొక కాలుతున్న శవం వంటి కోట్స్ మరియు సక్సెస్ స్టోరీస్ చెప్పి మాలో సెల్ఫ్ కాన్ఫిడెన్స్ పెంచేవారు.ఉన్నత స్థాయికి ఎదుగుతావని పదేపదే నన్ను ఉద్దేశించి చెప్పిన మాటలు కష్టపడి చదివేలా ప్రేరేపించి ప్రభుత్వ ఉద్యోగంలో స్థిరపడేలా చేశాయి.

**- కూర శిరీష కానిస్టేబుల్**



చదువులో చురుకుగా ఉండి అలసత్వంవహించే నేను సార్ ప్రోత్సాహంతో జిల్లా స్థాయి పోటీలలో పాల్గొని ద్వితీయ విజేతగా నిలిచాను.అంతర్జాతీయ నోబెల్ శాంతి బహుమతి గ్రహీత డాక్టర్ కైలాష్ సత్యార్థి గారి చేతుల మీదుగా అవార్డును అందుకోవడం చిరస్మరణీయం.

**- గుంపుల దేవకుమార్, బీసీఏ ఫైనల్ ఇయర్,సిటీ కాలేజ్**



వ్యాసరచన పోటీలలో ఎప్పుడు పాల్గొనని నన్ను హైస్కూల్ విద్యార్థులతో పోటీపడేలా నాలో ధైర్యాన్ని నింపి మండల తృతీయ విజేతగా నిలిచేలా చేసి సదిశ ఫౌండేషన్ ద్వారా ?1024 నగదు ప్రోత్సాహంకం,అంబేద్కర్ యువజన సంఘం ద్వారా నోట్ బుక్స్ అందేలా సార్ చేశారు.ఇట్టి విజయాన్ని ఇప్పటికీ నమ్మలేకపోతున్నాను.

**- కే.సాహిత్య, 7వ తరగతి**

# నేడు చందుర్తిలో భూ భారతి చట్టంపై అవగాహన సదస్సు

**సూర్య చందుర్తి**

రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలు పరిష్కరించాలనే ఉద్దేశంతో రాష్ట్ర ప్రభుత్వం కొత్తగా అమలు చేస్తున్న భూ భారతి చట్టంపై అవగాహన సదస్సును నేడు చందుర్తి మండల కేంద్రంలోని రైతు వేదికలో నిర్వహించనున్నట్టు మండల తహసీల్దార్ సిహెచ్ శ్రీనివాస్ పాత్రికేయ సమావేశం లో తెలిపారు. ఈ అవగాహన సదస్సుకు ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, రాజన్న సిరిసిల్ల జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, వేములవాడ ఆర్డీవో రాజేశ్వర్, తదితరులు హాజరు కానున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ సదస్సుకు మండలానికి చెందిన రైతులు, రైతు నాయకులు, స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, వివిధ పక్షాల నాయకులు, ప్రజలు హాజరై విజయవంతం చేయాలని తహసీల్దార్ కోరారు.ధరణి చట్టం వల్ల రైతులు ఎదుర్కొంటున్న భూ సమస్యలన్నిటికీ భూ భారతి చట్టంతో శాశ్వత పరిష్కారం లభిస్తుందని చందుర్తి తహసీల్దార్ సీహెచ్ శ్రీనివాస్ పేర్కొన్నారు. రైతుల బాధలు తీర్చేందుకే భూ భారతి చట్టం తీసుకు వచ్చిందని ఆయన వివరించారు. భూ సమస్యలతో బాధపడే వారంతా భూ భారతి చట్టాన్ని సద్వినియోగం చేసుకొని భూములపై తమ హక్కులు పొందాలని ఆయన కోరారు. భూ భారతి చట్టం విషయంలో రైతులకు ఏమైనా అనుమానాలు ఉంటే అవగాహన సదస్సుకు హాజరై తమ సందేహాలను నివృత్తి చేసుకోవాలని చందుర్తి తహసీల్దార్ శ్రీనివాస్ కోరారు.

# ఈనెల 23న బ్యాంకు అధికారులచే సమావేశం.

**సూర్య, సెంటినరీ కాలనీ**

కమాన్ పూర్ మండలంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో ఈనెల 23న రాజీ యువ వికాసం పథకం పై బ్యాంకు అధికారులతో సమావేశం నిర్వహించడం జరుగుతుందని మండల పరిషత్ అధికారి గంగాల లలిత ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 11 గంటలకు బ్యాంకు అధికారులతో సమావేశం నిర్వహించడం జరుగుతుందని బీసీ ఎస్సీ ఎస్టీ మైనార్టీ ఈబీసీ లబ్ధిదారులకు ఒకే విధమైన ఆర్థిక సహాయం అందజేయుటకు ఈ సమావేశం నిర్వహించడం జరుగుతుందని పేర్కొన్నారు. కమాన్ పూర్ మండలంలోని అన్ని గ్రామాల ఎస్సీ, ఎస్టీ బీసీ మైనార్టీ బిబిసి తరగతుల వారు ఓ బి ఎం ఎం ఎస్ లో ఆన్లైన్ నందు దరఖాస్తు చేసుకొని అట్టిప్రతిని కార్యాలయం నందు అందజేయాలని ఆమె కోరారు. సకాలంలో బ్యాంక్ అధికారులు హాజరు కావాలని ఆమె కోరారు.

## ఉదయం పూటనే పనులకు రావాలి.

**సూర్య సారంగాపూర్**



ఉపాధి పనులకు వచ్చే ఉపాధి హామీ కూలీలు ఉదయం పూటనే రావాలని జగిత్యాల జిల్లా అడిషనల్ డిఆర్డిఓ మదన్ మోహన్ అన్నారు. సారంగాపూర్ మండలంలోని లక్ష్మీదేవి పల్లి గ్రామంలో అటవీ ప్రాంతంలో ఉపాధి హామీ పనులను సోమవారం ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ప్రభుత్వం నిర్ణయించిన కొలతల ప్రకారం కందకాలు తవ్వాలని కూలీలకు సూచించారు. నాణ్యతతో కూడిన పనులు చేయడం ద్వారా కూలీలకు గరిష్టంగా రూపాయలు కూలీల ఖాతాలో జమ అవుతాయి అన్నారు. అటవీ ప్రాంతంలో ఉపాధి హామీ కూలీలు సుమారు 400 వరకు హాజరవడం పట్ల అడిషనల్ డిఆర్డిఓ మదన్ మోహన్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయన వెంట సారంగాపూర్ మండలం ఎంపీడీవో చౌడారపు గంగాధర్, ఏపీవో శ్రీలత, ఫీల్డ్ అసిస్టెంట్ నల్ల రవి ఉపాధి హామీ కూలీ లు ఉన్నారు.

## అంగరంగ వైభవంగా కృష్ణవేణి పాఠశాలలో ఆవిష్కార్ 2.0 వేడుకలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం కలవచర్ల, సెంటనరీ కాలనీ లో గల కృష్ణవేణి టాలెంట్ స్కూల్ వార్షికోత్సవ వేడుకలు ఆవిష్కార్ 2.0 పేరుతో ఆదివారం రాత్రి ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా ఆర్జీ-3 జనరల్ మేనేజర్ నరేంద్ర సుధాకర్ రావు, మండల విద్యాధికారి కొమురయ్య లు హాజరై మాట్లాడారు. ఈ 14 సంవత్సరాలలో పాఠశాల అందుకున్న విజయాలు, లక్ష్యాల పట్ల హర్షం వ్యక్తం చేశారు. అదే విధంగా వారు వచ్చే విద్యా సంవత్సరం ఆవిష్కరిస్తున్న కార్యక్రమాలను అభినందించారు. ముఖ్యంగా హెల్మెట్ అవగాహన మీద చేసిన నృత్యం, బెట్టింగ్ అప్ వలన కలిగే అనర్ధాలు, వాటి వలన వాళ్ళ పిల్లలు పడే బాధలు నాటకం రూపంలో ప్రదర్శన చేసిన విద్యార్థినులను అందరూ అభినందించారు. పాఠశాల కరస్పాండెంట్ చందుపట్ల తిరుపతి రెడ్డి వేడుకను ఉద్దేశించి మాట్లాడుతూ ఆవిష్కార్ 2.0 అనగా మేము రెండు ఆవిష్కరణలు చేయబోతున్నామని ఒకటి వచ్చే విద్యా సంవత్సరం సీబీఎస్ఈ కరికులం ను ప్రవేశ పెట్టడం, రెండవది వచ్చే జనవరి మాసం కల్లా నూతన భవనం లోకి పాఠశాలను మార్చడం అని తెలిపారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు బర్ల శ్రీనివాస్ పాఠశాల ప్రణాళిక లో భాగంగా పాఠశాల స్థాపించిన ఈ 14 సంవత్సరాలలో వారు అందుకున్న విజయాలు, చేరుకున్న లక్ష్యాలను వివరించారు. ఈ వేడుకలలో భాగంగా దాదాపు 800 మంది విద్యార్థిని, విద్యార్థులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఉమ్మడి కమాన్ పూర్ మండల మాజీ జెడ్పిటిసి గంట వెంకట రమణ రెడ్డి, పాఠశాల డైరెక్టర్స్ అనిల్ కుమార్ రెడ్డి, రంజిత్ రెడ్డి, ప్రెస్ మిత్రులు, ఉపాధ్యాయుని, ఉపాద్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు మరియు వారి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే రమేశ్ బాబు పై క్రిమినల్ కేసు నమోదు చేయాలి.

**- కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చెదలు**

**సూర్య - కథలాపూర్**



వేములవాడ మాజీ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బాబు పై క్రిమినల్ కేసు నమోదు చేయాలని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు చెదలు సత్య నారాయణ పేర్కొన్నారు. సోమవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ తప్పుడు ధ్రువ పత్రాలతో అధికారులను, న్యాయస్థానాలను 15 ఏళ్ల పాటు మోసం చేశారని, కోర్టు ఆయన వద్ద రూ 30 లక్షలు వసూలు చేయడాన్ని స్వాగతిస్తున్నామని అన్నారు.ప్రభుత్వంలో 15 సంవత్సరాల పాటు ఎమ్మెల్యే గా ఉండి అనుభవించిన జీతభత్యాలు, అలవెన్సులు, ఇతరత్ర సొమ్మును వసూలు చేసి ప్రభుత్వ ఖజానాకు జమ చేయించాలని కోర్టును కోరారు. 15 సంవత్సరాల నుండి ప్రస్తుత ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ ను ఎమ్మెల్యేగా పరిగణించాలని, ఆయనకు, వేములవాడ నియోజక వర్గ ప్రజలకు భేషరతుగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్ చేశారు. కోర్టు వెంటనే రమేశ్ బాబు ను అరెస్టు చేసి క్రిమినల్ కేసు నమోదు చేయాలని అన్నారు.

# ఘనంగా నేషనల్ పీఆర్ డే ఉత్సవాలు

## -బాధ్యత్యతో ఏఐ వాడాలి -సింగరేణి ఛైర్మన్ బలరాం

**సూర్య, సెంటినరీ కాలనీ**

మానవాళి జీవితంలోని అన్ని అంశాలను కృత్రిమ మేథ (ఏ ఐ) ప్రభావితం చేస్తుందని, ఈ సాంకేతిక విప్లవం పట్ల వ్యతిరేక ధోరణి మాని దాన్ని సమర్థంగా, బాధ్యతతో వినియోగించుకోవడం మీద దృష్టి పెట్టాలని సింగరేణి కాలరీస్ కంపెనీ ఛైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ నేనావత్ బలరాం నాయక్ అన్నారు. పబ్లిక్ రిలేషన్స్ సొసైటీ ఆఫ్ ఇండియా (పీ ఆర్ ఎస్ ఐ) హైదరాబాద్ చాప్టర్ తెలుగు విశ్వవిద్యాలయంలో నిర్వహించిన జాతీయ ప్రజా సంబంధాల దినోత్సవాలకు బలరాం ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించారు. "ఏఐ మరీ కొత్త విషయం కాదు. ఇది ఎప్పటి నుంచో ప్రభావం చూపుతూ ఉంది. మానవాళి మనుగడ దీనిమీద ఆధారపడి ఉందని అనడం అతిశయోక్తి కాదు," అని ఆయన చెప్పారు. తాను సారథ్యం వహిస్తున్న సింగరేణి సంస్థ లో కూడా కాలానుగుణంగా టెక్నాలజీ వాడకాన్ని ప్రోత్సహిస్తున్నట్లు ఆయన చెప్పారు. కార్మికులు,



అధికారుల సమన్వయంతో సింగరేణిలో ప్రవేశపెట్టిన వినూత్న పథకాలను ఆయన విశదీకరించారు. పీఆర్ఎస్ఐ వైస్ చైర్మన్ మహేశ్ బుడగం మాట్లాడుతూ...మానవీయ కోణంతో, ప్రజాసంబంధాలకు నూతన నిర్వచనం ఇచ్చి సిఅండ్ఎండి నేనావత్ బలరాం నాయక్ చేపట్టిన పథకాలు, కార్యక్రమాలు కార్మికులు, ఉద్యోగుల మన్ననలు అందుకున్నాయని చెప్పారు. బలరాం గారి సమర్ధ నాయకత్వంలో సింగరేణి నూతన అధ్యాయాలు సృష్టిస్తున్నాదని అభినందించారు. మహీంద్రా యూనివర్సిటీ డిజిటల్ మీడియా అండ్ కమ్యూనికేషన్స్ స్కూల్ ప్రొఫెసర్ శశిధర్ నంజుండయ్య కీలకోపన్యాసం చేస్తూ- వృత్తి నిపుణులు ఏ ఐ ని ప్రభావశీలంగా ఎలా వాడుకోవచ్చో విశదీకరించారు. సమాచార ప్రసారంలో టెక్నాలజీ పాత్ర అనూహ్యంగా పెరుగుత ున్న నేపథ్యంలో నైతికత కు పెద్దపీట వేయాలని సూచించారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన పీఆర్ఎస్ఐ మాజీ జాతీయ ఉపాధ్యక్షుడు కృష్ణ బాజీ తన నలభై ఏళ్ల కెరీర్ లో పీ ఆర్ ను శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం ఎలా ప్రభావితం చేసింది వివరించారు. ఈ సందర్భంగా పీఆర్ఎస్ఐ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ అజిత్ పాఠక్ పంపిన సందేశాన్ని నేషనల్ కమిటీ సభ్యులు మోహన్ రావు చదివి వినిపించారు. పీఆర్ఎస్ఐ హైదరాబాద్ చాప్టర్ ఛైర్మన్, ఎం ఎన్ ఆర్ యూనివర్సిటీ డైరెక్టర్ (కొలాబరేషన్స్) మరియు ప్రొఫెసర్ (కమ్యూనికేషన్స్) డాక్టర్ ఎస్ రాము మాట్లాడు తూ ఏ ఐ టెక్నాలజీ ని సమర్థంగా వినియోగి ంచుకోవడం ఎలాగో విద్యార్థులకు బోధించాలని సూచించారు. ఛాప్టర్ కార్యదర్శి డాక్టర్ కంభంపాటి యాదగిరి వందన సమర్పణ చేశారు.

## బడిబాట పోస్టర్ ఆవిష్కరణ

**సూర్య ఇబ్రహీంపట్నం**




మండలంలోని తిమ్మాపూర్ గ్రామ మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో సోమవారం బడిబాట పోస్టల్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు గుర్రాల విజయలక్ష్మి మాట్లాడుతూ పాఠశాలలో శిక్షణ పొందిన అనుభవజ్ఞులైన ఉపాధ్యాయులచే విద్యా బోధన చేస్తున్నామని, అలాగే ఎల్కేజీ నుంచి ఐదవ తరగతి వరకు ఇంగ్లీష్ మీడియం బోధన ఉంటుందని తెలిపారు. శారీరక మానసిక వికాసానికి యోగ, కరాటే, డాన్స్ తో పాటు కల్చరల్ ప్రోగ్రామ్లు నిర్వహిస్తున్నామని అన్నారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో బోధన ఉంటుందని అధిక ఫీజులు చెల్లించి ప్రైవేటు పాఠశాలలో చేర్పించవద్దని సూచించారు. ప్రభుత్వ పాఠశాలలో ప్రభుత్వం అందించే ఉచిత పాఠ్యపుస్తకాలు, బట్టలు, రుచికరమైన మధ్యన భోజనం వసతులు ఉంటాయని తెలియజేశారు. అనంతరం విద్యార్థులచే గ్రామంలో ర్యాలీ నిర్వహించి కరపత్రాలు పంచుతూ, విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చర్పించాలని గ్రామస్తులకు వివరిస్తూ ర్యాలీని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు తులసి వేణుగోపాల్, కల్లూరి నరేష్, అంగన్వాడి టీచర్లు గిరిజ, రత్నమాల, తల్లిదండ్రులు, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## ఆది శ్రీనివాస్ ను సన్మానించి న జువ్వడి కృష్ణారావు

**సూర్య -కోరుట్ల**

ప్రస్తుతవేములవాడ శాసనసభ్యుడు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాజీ వేములవాడ ఎమ్మెల్యే చెన్నమనేని రమేష్ బాబు భారత పౌరసత్వం పై చేసిన న్యాయపోరాటం లో దేశ అత్యున్నత న్యాయస్థానం ఆది శ్రీనివాస్ కు అనుకూలంగా తీర్పునివ్వడం చెన్నమనేని రమేష్ భారత పౌరుడు కాదు అని పేర్కొన్న సంగతి విధిత మె ఆది శ్రీనివాస్ కు 25 లక్షలు చెల్లించాల్సిందిగా అదేవిధంగా న్యాయ ప్రాధికారిక సంస్థకు 5 లక్షల రూపాయలు రమేష్ బాబు చెల్లించాల్సిందిగా గతంలో ఇచ్చిన తీర్పులో దేశ సర్వోన్నత న్యాయ స్థానం పేర్కొనగా సోమవారం హైదరాబాద్ లో రమేష్ బాబున్యాయ వాదులద్వారఆది శ్రీనివాస్ కు 25 లక్షల రూపాయలు చెల్లించారు .ఈ సందర్భంగా జువ్వడి క్రిష్ణరావు ఆది శ్రీనివాస్ ను శాలువాతో సన్మానించి అభినందించారు. ఈ సందర్భంగా జువ్వాడి కృష్ణారావు విలేకరులతో మాట్లాడుతూ భారత పౌరసత్వం లేనప్పటికి చె న్నమనేని రమేష్ బాబు తప్పుడు అఫిడవిట్ సమర్పణ ద్వారా శాసనసభ్యునిగా ఎన్నికై ప్రభుత్వ నుండి జీతభత్యాల రూపంలో తీసుకున్న డబ్బులు మొత్తం రాష్ట్ర ప్రభుత్వం రికవరీ చేయాలని అన్నారు .ఈ కార్యక్రమంలో జువ్వాడి కృష్ణారావుతోపాటు బొమ్మ శ్రీరా%శీ% చక్రవర్తి పాల్గొన్నారు.



## ఉద్యమ పార్టీకి ఇరవై ఐదేళ్లు

### - బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి

### - మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్

**సూర్య మల్యాల**



ఈ నెల 27న వరంగల్‌లో జరుగనున్న బిఆర్ఎస్ రజతోత్సవ సభకు ప్రజలు బి ఆర్ఎస్ కార్యకర్తలు తరలివచ్చి విజయవంతం చేయాలని చొప్పదండి మాజీ ఎమ్మెల్యే సుంకే రవిశంకర్ అన్నారు. సోమవారం మల్యాల మండలం కేంద్రం లో బీఆర్ఎస్ ముఖ్య నాయకులతో సమావేశం నిర్వహించారు ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ మోసపూరిత హామీలతో గద్దెనెక్కిన కాంగ్రెస్ పార్టీ ఏ ఒక్క హామీని కూడా సంపూర్ణంగా అమలు చేయకుండా ఆపసోపాలు పడుతుందని విమర్శించారు 16 నెలల కాలంలో రైతులు,కార్మికులు, సామాన్య ప్రజలు, ఉద్యోగులు, విద్యార్థులు, సబ్బండ వర్గాలు ఆనేక కష్టాలు పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అన్నీ వర్గాలను మోసం చేసి బూటకపు మాటలతో అరాచక పాలన చేస్తున్నారని విమర్శలు చేశారు.కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తే, ప్రశ్నిస్తే కేసులు పెడుతున్నారని ప్రజలంతా గమనిస్తున్నారని, రాబోయే ఏ ఎన్నికైనా బీఆర్ఎస్ పార్టీ ఘన విజయం సాధించడం ఖాయమన్నారు.రజతోత్సవ సభకు బయలుదేరే ముందు గ్రామాల్లో గులాబీ జెండాలు ఆవిష్కరించాలని, అనంతరం ప్రజలతో కలిసి సభకు పెద్ద ఎత్తున తరలిరావాలని సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ జెడ్పిటిసి రామ్మోహన్ రావు బిఆర్ఎస్ మండల అధ్యక్షులు జనగాం శ్రీనివాస్ పోతారం నూకపల్లి సింగల్ విండో ఛైర్మన్ లు సాగర్ రావు మధుసూదన్ రావు ముత్యంపేట మాజీ సర్పంచ్ బద్దం తిరుపతిరెడ్డి మాజీ ఎంపీపీ తైదల శ్రీలత బిఆర్ఎస్ నాయకులు సామల దేవరాజం పందిరి శేఖర్ తదితరులు పాల్గొన్నారు

## సింగరేణి హైస్కూల్ లో డంప్ మెన్, ట్రిప్ మెన్ పోస్టులకు రాత పరీక్షలు

**సూర్య, సెంటినరీ కాలనీ**



సింగరేణి సంస్థ ఆర్జీ-2 ఏరియా పరిధి 8 ఇంక్లైన్ కాలనీలోని సెక్టార్-3 సింగరేణి కాలరీస్ ఉన్నత పాఠశాలలో 11 ఇంటర్నల్ డంప్ మెన్ %డ% ట్రిప్ మెన్ పోస్టులకు రాత పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఎస్ఓటు జిఎం ఏం.రాముడు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ రాత పరీక్షలకు 110 మంది అంతర్గత అభ్యర్థులు దరఖాస్తు చేసుకొని 109 మంది పరీక్షలకు హాజరైనారు. ఈ కార్యక్రమంలో డిజిఎం (పర్సనల్) %డ% అధికార ప్రతినిధి ఎస్.అనిల్ కుమార్, డిజిఎం ఐఈడీ మురళీకృష్ణ, మరియు పాఠశాల హెడ మాస్టర్ ఎన్. సుందర్ రావు పాల్గొన్నారు.

## భూభారతి చట్టంపై 24న అవగాహన సదస్సు..

### - తహసిల్దార్ మారుతి రెడ్డి

**సూర్య గంభీరావుపేట**



భూభారతి కొత్త ఆర్ఓఆర్ చట్టంపై ఈనెల 24న మండల కేంద్రంలోని రైతు వేదికలో అవగాహన సదస్సు నిర్వహిస్తున్నామని తహసిల్దార్ మారుతి రెడ్డి పేర్కొన్నారు. ఈ అవగాహన సదస్సుకు జిల్లా కలెక్టర్ ఆర్డీవో హాజరవుతారని అన్నారు. మండలంలోని అన్ని గ్రామాల రైతులు,రైతు ప్రజా ప్రతినిధులు , స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు అధిక సంఖ్యలో హాజరై భూ భారతి కొత్త ఆర్ఓఆర్ చట్టం 2025 యొక్క ఆవశ్యకతను అవగాహన చేసుకోవాలని ఈ చట్టంపై సందేహాలను నివృత్తి చేసుకోగలరని తహసిల్దార్ మారుతి రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు.

## కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడికి 'మాల మహానాడు' సన్మానం.

**సూర్య.ఇల్లంతకుంట.**



మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షు డిగా నియమితులైన కోమటిరెడ్డి భాస్కర్ రెడ్డిని ఇల్లంతకుంట మండ ల మాల మహానాడు మండల అధ్యక్షులు ఎలుక రామస్వామీ,సభ్యులు కలిసి శాలువాకప్పి సన్మానం చేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీఎంపీపీ గుడిసె ఐలయ్యయాదవ్, అంబేద్కర్ సంఘం మండల అధ్యక్షుడు మామిడి సంజీవ్ , మామిడి రాజు,ఎలుక స్వామి, సోల్లు ప్రశాంత్, న్యాత అశోక్,మామిడి కమలాకర్,ఎలుక అనీల్, ధామెర నర్సయ్య, సుధాకర్, మామిడి అంజయ్య, సోల్లు కిష్టస్వామి, ఎలా రాజు, సోల్లు శ్రీకాంత్,సోల్లు కరుణాకర్ ఎలుక బాబు, ఎలుక కనుకయ్య, ఎలుక స్వామి, సోల్లు శేఖర్,దండి రాజేషం, దాసనం ఆంజనేయులు, కోడిపెల్లి మల్లేశం,నాయకులు పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వెల్డింగ్ కార్మికుడికి ఆర్థిక సహాయం.

**సూర్య. ఇల్లంతకుంట**



ఇల్లంతకుంట కు చెందిన రాగుల సంతోష్ అనే వెల్డింగ్ కార్మికుడు వెల్డింగ్ పని చేస్తుండగా గ్యాస్ లికై గాయాలు పాలవగా,వైద్య ఖర్చు ల కై ఇల్లంతకుంట వాయుపుత్ర అసోసియేషన్ సభ్యులు రూ. 10 వేలు అందించగా, గాలిపల్లి గ్రామానికి చెందిన అయ్యన్నగారి హరికృష్ణ రెడ్డి అనే వెలీజీపూర్ ప్రభుత్వ ఉపాధ్యాయుడు రూ.2000,గాలిపల్లి గ్రామానికి చెంది హైదరాబాద్ కెమికల్ యజమాని పులి మధు గౌడ్ రూ. 1000 లను ఆర్థిక సహాయంగా ఆ కుటుంబ సభ్యులకు అందజేశారు.అధ్యక్షులు తిప్పారపు సురేష్ కుమార్, కొట్టపల్లి యాదగిరి, నాగరాజు, మామిడి తిరుపతి,సంతోష్, మామిడి హరిష్, నరేష్, లంకోజు చంద్రం, దాసరి రాజు, చంద్రం, గోకులకొండ మహేందర్,శ్రీధర్, తదితరులు వున్నారు.

## జిల్లా స్థాయి క్విజ్ పోటీలలో విద్యార్థుల ప్రతిభ

**సూర్య,రాయికల్**



జిల్లా స్థాయి క్విజ్ పోటీలలో మండలం లోని కుమ్మరి పల్లి గ్రామానికి చెందిన విద్యార్థులు ప్రతిభ కనబరిచారు.ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులలో దాగి ఉన్న ప్రతిభా నైపుణ్యాలను వెలికితీయాలనే ఉద్దేశంతో సమగ్ర శిక్షా,రాష్ట్రీయ ఆవిష్కార్ అభియాన్ లో భాగంగా సోమవారం జిల్లా కేంద్రంలో జగిత్యాల జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రాథమిక పాఠశాలల 3,4,5వ తరగతులకు, ఉన్నత పాఠశాలల 8,9వ తరగతి విద్యార్థులకు నిర్వహించిన క్విజ్ పోటీలలో రాయికల్ మండల కుమ్మరి పల్లె పాఠశాల విద్యార్థులు షేక్ హమీద్ ద్వితీయ స్థానం, గుమ్మడి అక్షిత్ తృతీయ స్థానం సాధించి జిల్లా విద్యాధికారి రాము చేతుల మీదుగా మెడల్, జ్ఞాపిక, సర్టిఫికెట్లను అందుకున్నారు.ఈ సందర్భంగా విద్యార్థులను మండల విద్యాధికారి శ్రీపతి రాఘవులు, ప్రధానోపాధ్యాయులు కడకుంట్ల అభయ్ రాజ్, ఉపాధ్యాయులు బెజ్జంకి హరికృష్ణ,కడకుంట్ల వినోద్ కుమార్ లు అభినందించారు.